


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 118 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రధానితో ముగిసిన గవర్నర్ సమావేశం



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీతో జరిగిన గవర్నర్ నరసింహన్ సమావేశం ముగిసిన. గవర్నర్ అరగంట పాటు ప్రధానితో భేటీయై పలు విషయాలపై చర్చించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితులను ప్రధానికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్, భూదస్త్రాల ప్రక్షాళనతో మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. కేంద్రం అనుమతుల వల్ల కాళేశ్వరం, పోలవరం ప్రాజెక్టుల పురోగతి బాగుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు. రాష్ట్రపతి శీతాకాల విడిది సందర్భంగా ఇద్దరు సీఎంలు కలిసి అన్ని విషయాలపై మాట్లాడుకున్నారని.. విభజన సమస్యల పరిష్కారానికి ఇద్దరూ సానుకూలత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

# భారత్ వైపు చూస్తున్న అంతర్జాతీయ సంస్థలు



- దేశాభివృద్ధిలో ఇప్పుడు నిర్లిప్తత లేదు
- ప్రజల లక్ష్యాలు, ఆకాంక్షలు ఉన్నతంగా మారాయి
- మినీ ప్రపంచ పార్లమెంటులో కూర్చున్నట్లు ఉంది

### ప్రవాస భారతీయుల సదస్సులో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు భారత్ వైపున పాజిటివ్ దక్పథంతో చూస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రవాస భారతీయుల సదస్సులో ఆయన ఇవాళ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 21వ శతాబ్ధపు అవసరాలను దృష్టిలో పెట్టుకుని, రవాణా, టెక్నాలజీపై ఇన్వెస్ట్‌మెంట్ పెంచుతున్నట్లు ప్రధాని తెలిపారు. ముందు ఎలా ఉందో, ఇప్పుడు అలాగే నడుస్తుందన్న నిర్లిప్తత ఇప్పుడు లేదని, ప్రజల తరువాయి 2లో

## ఆధార్‌పై పోరాటం ఆగదు

న్యూఢిల్లీ : ఆధార్ సంబంధిత సమస్యలపై పోరాటం కొనసాగుతుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంటులోనూ, బయటా పోరాడతామని తెలిపింది. ఆ పార్టీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ ఓ ప్రకటనలో ఈ విషయం చెప్పారు. ఆధార్ కార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనను కొనసాగిస్తామని డెరెక్ పేర్కొన్నారు. పార్లమెంటులో నోటీసులివ్వడం, ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలు అడగటం, మమత బెనర్జీ నిర్వహించే బహిరంగ సభల్లో మాట్లాడటం వంటి మార్గాల్లో తాము ఆధార్ కార్డ్ సంబంధిత సమస్యలను బయటపెడుతున్నామని పేర్కొన్నారు. దీనిని తాము ఆపేది లేదన్నారు. టీఎంసీ చీఫ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఆధార్‌ను తీవ్రంగా తరువాయి 2లో

# హెచ్1బీ వీసాలపై భారతీయులకు పెద్ద ఊరట

వాషింగ్టన్: హెచ్1బీ వీసా నిబంధనల్లో సవరణలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని విదేశీ ఐటీ ఉద్యోగులు, ముఖ్యంగా భారతీయులకు పెద్ద పూరట కలిగించే నిర్ణయమిది. వేలాది మంది హెచ్1బీ వీసా దారులను అమెరికా నుంచి వెనక్కి పంపే ఎలాంటి ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోబోమని అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సోమవారం వెల్లడించింది. ఈ ప్రకటనతో గ్రీన్ కార్డు కోసం వేచి చూస్తున్న అక్కడి భారతీయ హెచ్1బీ వీసాదారులకు పూరట లభించింది. వీసా పొడిగింపు నిరాకరించి వేలాది మంది హెచ్1బీ వీసాదారులను బలవంతంగా అమెరికా నుంచి వెనక్కి పంపిచాలనే నిబంధనలను యూఎస్‌సీఐఎస్ పరిగణలోకి తీసుకోదని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) మీడియా రిలేషన్స్ అధికారి జొనాతన్ వితింగ్టన్ వెల్లడించారు.

ప్రస్తుతమున్న నిబంధనల మేరకు ఏసీ 21లోని సెక్షన్ 104(సీ) ప్రకారం హెచ్1బీ వీసాదారులకు ఆరేళ్లకుపైగా పొడగింపు లభిస్తోంది. అయితే దీనిలో మార్పులు చేసే ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోమని యూఎస్‌సీఐఎస్ తెలిపింది. ఒకవేళ మార్పులు ఏదైనా జరిగినా హెచ్1బీ వీసా తరువాయి 2లో




## జాతీయగీతం తప్పనిసరి కాదు



దిల్లీ: సినిమా థియేటర్లలో జాతీయ గీతం ప్రదర్శించడం తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పలు సూచనలు పరిగణనలోకి తీసుకొని సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. థియేటర్లలో సినిమా ప్రదర్శనకు ముందు జాతీయ గీతం ప్రదర్శించాలని, ఆ సమయంలో ప్రేక్షకులు లేచి నిలబడానికి గతంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవరించింది. సినిమా ప్రదర్శించే ముందు జాతీయగీతం వచ్చినపుడు తప్పనిసరిగా నిలబడాలని గతంలో ఇచ్చిన తీర్పుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. బలవంతంగా ప్రజల మీద దేశభక్తిని రుద్దడం సరైన పద్ధతి కాదని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై సవరణలు చేయాల్సిందిగా కోర్టును కేంద్రం కోరింది.

ఇందులో భాగంగా కేంద్రం కొన్ని సవరణలు చేసిన నివేదికను న్యాయస్థానానికి సమర్పించింది. 12 మంది సభ్యులతో కూడిన బృందం ఈ నివేదికను రూపొందించి కొన్ని సూచలను చేసినట్లు అటార్నీ జనరల్ తరువాయి 2లో

## అన్ని నదులు కలిపి 'మహా సంగమం' చేస్తాం

- రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగనక్కర్లేదు
- విద్యార్థి బృందాల సేవలు వినియోగించుకోవాలి
- సంపద సృష్టికి శాస్త్ర సాంకేతికత దోహదపడుతోంది

### 'జన్మభూమి- మా ఊరు' టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి: శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అన్ని నదులు కలిపి 'మహా సంగమం' చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రేపు నిర్వహించే మెగా రుణమేళా, బ్యాంకు లింకేజి కార్యక్రమాలను విజయవంతం చేయాలాని ఆయన పిలుపునిచ్చారు. బ్యాంకుల చుట్టూ రుణాల కోసం తిరిగే అవసరం లేదని తేల్చిచెప్పారు. బ్యాంకర్లే జన్మభూమి సభలకు వచ్చి రుణమేళా నిర్వహించడం, బ్యాంకు లింకేజిలు ఇవ్వడం ఇదే తొలిసారిగా అభివరి?ంచారు. జన్మభూమి-మా వూరు' నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో టెలికానా రెన్స్ నిర్వహించారు.

ప్రతి గ్రామానికి, వార్డుకు డెవపల్‌మెంట్ విజన్ డాక్యుమెంట్ రూపొందించాలన్న సీఎం... అందుకు 16వేల విద్యార్థి బ ృందాల సేవలు వినియోగించు కోవాలన్నారు. తెలివి తేటలకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు.

ప్రకృతిని కాపాడుకోవడానికి, పేదరికం నిర్మూలనలకు, సంపద సృష్టికి శాస్త్ర సాంకేతికత దోహదపడుతోందని తెలిపారు. ప్రతి రైతు ఏడాదికి 3లక్షల నుంచి 4 లక్షలు సంపాదించే స్థితి రావాలని సీఎం స్పష్టం చేశారు.

## సంక్రాంతికి 5వేల ప్రత్యేక బస్సులు

అమరావతి: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాతి కోసం ఏపీఎస్ ఆర్టీసీ సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌కు రాకపోకల కోసం 5వేల ప్రత్యేక సర్వీసులను నడపనుంది. ప్రయాణికులకు సహకరించేందుకు ఆర్టీసీ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వచ్చేవారు కొన్ని విషయాల్ని గమనించాల్సిన అవసరముందని సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు, ఎల్బీనగర్‌లో ఫ్లైఓవర్ పనుల కారణంగా బస్సులు కొంత ఆలస్యం అయ్యే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. రిజర్వేషన్ చేయించుకున్న వారికి బస్సు బయలుదేరే సమయాన్ని సంక్షిప్త సందేశాల రూపంలో పంపిస్తామన్నారు. ఆర్టీసీ మొబైల్ యాప్ ద్వారా బస్సు ఎక్కడుందో తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.




## పీజీ వరకు బాలికలకు ఉచిత విద్య అందించాలి

### టి. మంత్రి కడియం శ్రీహరి

హైదరాబాద్ : దేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు పీజీ వరకు గురుకుల విధానంలో ఉచిత విద్యను అందించాలని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి కేబినెట్ అడ్వయిజరీ బోర్డ్ ఆన్ ఎడ్యుకేషన్(కేబ్) మీటింగ్ లో ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా బాలికల విద్యను ప్రోత్సహించడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రతిపాదించడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన క్యాబినెట్ అడ్వయిజరీ బోర్డ్ ఆన్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసింది. ఈ కేబ్ గౌహతి, న్యూఢిల్లీ, భువనేశ్వర్ లలో మూడుసార్లు సమావేశమై నాల్గోసారి హైదరాబాద్ లో నేడు సమావేశం అయింది. ఈ సమావేశానికి జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి నీరాజా యాదవ్, అస్సాం విద్యాశాఖ మంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ రీనారాయ్, మెంబర్ సెక్రటరీ మీనాక్షీ గార్గ్, ఇతర అధికారులు హాజరయ్యారు. తెలంగాణలో విద్యాశాఖలో తీసుకొచ్చిన సంస్కరణలు, బాలికల విద్య కోసం తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో తరువాయి 2లో



# పారదర్శక పాలన ఉండడానికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం




గాజువాక: పారదర్శక పాలనకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యే సేవా శిభిరాలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పాలన నీతి నిజాయితీలతో ఆడంబరాలకు తావివ్వకుండా పారదర్శకంగా జవాబుదారీతో ఉన్నప్పుడే ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతాయని, అందుకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని అన్నారు. అనంతరం వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి ఆరోగ్యరంగం లో ఉన్నత విద్యలో, పాలనలో కంప్యూటర్ వినియోగం గురించి చర్చించి, తమ అభిప్రాయాలు తెలియ జేసారు. చర్చకు ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, డి.నాగమణి, నాయకత్వం వహించారు. అంతకమందు వలంటీర్లు 48వ వార్డు లోని బర్మాకానీ, ఇందిరా కాలనీ-2, ఇందిరాకాలనీ-1లలో ఇంటింటి సర్వేని నిర్వహించి వ్యక్తిగత, సామాజిక సమస్యలను, ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల స్పందనకు సేకరించారు. ఈ సర్వేలో 150 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

### సాయి గణపతిలో

# 'గ్లోబల్ ఆటో కాంపోనెంట్స్' ప్రాంగణ ఎంపికలు

## 10మంది ఎంపిక




విశాఖపట్నం: ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థ సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాలలో చెన్నైకు చెందిన ఆటోమోటివ్ పరికరాల తయారీ సంస్థ 'గ్లోబల్ ఆటో కాంపోనెంట్స్ (ప్రై) లిమిటెడ్' మంగళవారం ప్రాంగణ నియామకాలు చేపట్టింది. మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఈ ఎంపికలలో భాగంగా రాత పరీక్ష, ముఖాముఖి ఇంటర్వ్యూలను నిర్వహించగా, పరీక్షకు అర్హులైన 65 మందిలో 10 మందిని ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. శిక్షణ అనంతరం వీరిని నేరుగా ఉద్యోగాలలో నియమించనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వీరికి జీతంతో పాటు వసతి, ప్రయాణ సౌకర్యాలను అభ్యర్థన మేరకు సమకూర్చనున్నామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యుడు డా.జోషువా జయప్రసాద్ అభినందిస్తూ నియామక పత్రాలను అందజేశారు. యంత్రాల, పరికరాల ఖచ్చితత్వాన్ని తయారు చేసి, నిర్వహించే ఈ ప్రముఖ సంస్థలో ఉద్యోగాలు సాధించడం వలన విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకొని, మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలలో మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాధిపతులు, అధ్యాపకులు, స్పాక్ అధికారి పి.జానీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలి - డిఈఓ ఎమ్. అబ్రహం

ఆలమూరు :- గత ఏడాది కంటే ఈ సంవత్సరం 10వతరగతి ఉత్తీర్ణతా శాతం పెరిగేవిధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.అబ్రహాం అన్నారు. మండల పరిధి చెముడులంక ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా 10వతరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మండలంలో గత ఏడాది 99.1% 10లో ఉత్తీర్ణత పొందారని ఈ ఏడాది నూటకి నూరుశాతం సాధించాలని ఆయన సూచించారు. అలాగే 10వతరగతి విద్యార్థులకు తప్పనిసరిగా సబ్జెక్టకు 70ని॥లు బోధనా సమయం వుండేటట్లు చర్యలు తీసుకొని విద్యలో వెనుకంజలో వున్న వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈయన వెంట సంబంధిత పాఠశాలల ప్రధానపోధ్యాయులు వున్నారు.

# రావులపాలెంలో 5వ విడత జన్మభూమి మా ఊరు

రావులపాలెం మంగళవారం స్థానిక ముసలి రామాలయం వద్ద గల పార్కు చెరువు సమీపంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన5 వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కేవలం టిడిపితోనే సాధ్యమని, ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్నా, రైతు సంక్షేమానికి చేయూతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా 95 మందికి రేషను కార్డులు, 706 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ప్రజా ప్రతినిధులచే అందచేశారు. ఆరోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖ, వ్యవసాయశాఖ, విద్యాశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ళు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడి కార్యకర్తలుచే సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ శేషగిరిరావు, డిసిఎమ్ఎస్ ఛైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, నందం వీర వెంకట సత్యనారాయణ, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, కుడిపూడి శ్రీనివాసరావు, యంపిటిసిలు బొక్కా ప్రసాద్, కొండేపూడి రామకృష్ణ, యార్లగడ్డ సునీత, తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావు, కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్, విఆర్ఓలు, గ్రామస్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తెలుగువారు అత్యంత ప్రీతి పాత్రమైన పండుగగా జరుపుకునే సంక్రాంతి పండుగలో తెలుగు సాంప్రదాయాలు, హరిదాసు, భరతనాట్యం, విచిత్ర వేషధారణలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. అలాగే బాలికోన్నత పాఠశాలలో రంగు ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించారు. తెలుగుదనం ఉట్టి పడేలా విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఎమ్. శేషగిరి, నందం వీర వెంకట సత్యనారాయణ, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, విద్యా కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, సి.హెచ్. విద్యాసాగర్, పడాల రామకృష్ణారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, ఎమ్. గోపాలరెడ్డి, గొలుగూరి సత్యనారాయణరెడ్డి, గొలుగూరి ఆదిరెడ్డి, మద్దింశెట్టి శ్రీనివాస్, రాము, చిర్ల కనికిరెడ్డి, సుధాకరరెడ్డి, దుళ్ళ వెంకటేశ్వర్లు, కుడుపూడి నాగభూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జన్మభూమి కార్యక్రమం

ఆలమూరు :- మండలపరిధిలోని సంధిపూడి, పినపళ్ళ గ్రామాలలో మంగళవారం ఆయా గ్రామ సర్పంచ్‌లు యెరుబండి నాగమణి బుజ్జి, కొత్తూరి వీరన్ననాయుడు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ నాతి బుజ్జి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేషను కార్డులు, పెన్షన్లు మంజూరు పత్రాలు, చంద్రన్న భీమా పథకం బాండ్లును అధికారులు లబ్దిదారులకు అందజేసారు. పలు సంక్షేమ పథకాలపై పెట్టకున్న దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్‌సి ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, మండల ప్రత్యేక అధికారి ఎమ్.వి.వి. నాగబూషణం, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏఓ కె.వి.ఎన్.రమేష్ కుమార్, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, సిడిపిఓ బి.విజయశ్రీ తదితర అధికారులతో పాటు ఎంపిటిసిలు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## జాతీయగీతం తప్పనిసరి కాదు

కెకె.వేణుగోపాల్ తెలిపారు. జాతీయగీతాన్ని ప్రదర్శించడం అనేది థియేటర్ల యజమానులపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ జాతీయగీతం ప్రదర్శిస్తే నిలబడకుండా ఉండేందుకు దివ్యాంగులకు ఇచ్చిన మినహాయింపులో ఎటువంటి మార్పులు ఉండబోవని న్యాయస్థానం వెల్లడించింది. అన్ని సినిమా థియేటర్లలో జాతీయగీతాన్ని ఆలపించాలని, ఆ సమయంలో ప్రేక్షకులు నిలబడి దేశభక్తిని చాటాలని 2016 నవంబరు 30న సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులకు మార్పులు అవసరమనే అభిప్రాయాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గత అక్టోబరులో అభిప్రాయపడింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయమేమిటో తెలియజేయాలని కోరింది. దీనిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రమాణ పత్రాన్ని దాఖలు చేసింది.

### హెచ్1బీ వీసాలపై భారతీయులకు పెద్ద వూరట

దారులు అమెరికా నుంచి వెళ్లకుండా ఉండేందుకు మరో సెక్షన్ 106(ఏ)-(బీ) ద్వారా ఏడాది పొడగింపునకు ఆయా కంపెనీలు అభ్యర్థించే అవకాశం ఉందని జొనాతన్ తెలిపారు.

హెచ్1బీ వీసాలపై పెద్ద సంఖ్యలో భారతీయులను నియమించుకున్న అమెరికాలోని ఐటీ కంపెనీలు హెచ్1బీ వీసా మార్పుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ట్రంప్ యంత్రాగంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఈ వీసాల పొడిగింపును ఆపాలనే ప్రతిపాదనను ఇప్పటికే కొందరు అమెరికా శాసనకర్తలు, న్యాయవాద బృందాలు కూడా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. దీని వల్ల దాదాపు 5 నుంచి 7.5లక్షల భారత అమెరికన్లు వెనక్కి వెళ్లాల్సి వస్తుంది. దీంతో అమెరికాలో తీవ్ర నిపుణుల కొరత ఏర్పడుతుందని భావిస్తున్నారు. అమెరికన్లకే ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ట్రంప్ యంత్రాంగం హెచ్1బీ వీసాల్లో మార్పులు చేయాలని ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.

### పీజీ వరకు బాలికలకు ఉచిత విద్యా అందించాలి

ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వివరించారు. దేశవ్యాప్తంగా బాలికల విద్యను ప్రోత్సహించడం కోసం ఈ రోజు కేబ్ మీటింగ్ లో చర్చించిన అంశాలను విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు పీజీ వరకు గురుకుల విధానంలో ఉచిత, నిర్భంద విద్య అందించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ప్రత్యేకంగా డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు, ఎస్సీ, ఎస్టీ బాలికల కోసం గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. ఇదేవిధానాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలన్నారు. మహిళా యూనివర్శిటీలను కూడా అన్ని రాష్ట్రాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. కేజీబీవీలలో ప్రస్తుతం ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకే విద్య అందిస్తున్నారని, దీనిని ఇంటర్ వరకు పొడగించాలని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం వంద వరకే ఉందని, దీనిని 200కు పెంచాలని సూచిస్తున్నామన్నారు. యుక్తవయస్సు వచ్చిన బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్కూళ్లలో కౌన్సిలర్లను ఏర్పాటు చేయాలని, వారికి ఆరోగ్య-పరిశుభ్రత కిట్స్ ఉచితంగా అందించాలని అన్నారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయా విద్యాలయాలలో ఇంగ్లీష్ మీడియంలో సిబిఎస్ఈ సిలబస్ బోధిస్తున్నారని, ఇలాంటివి రెసిడెన్షియల్ విధానంలో మరిన్నిఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. బాలికలకు విద్యాలయాల్లో భద్రత కల్పించాలని, ప్రతి పాఠశాలలో పనిచేసే టాయిలెట్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కేబ్ మీటింగ్ లో నేడు ప్రతిపాదించారు. మొత్తానికి పాఠశాలల్లో అకాడమిక్ అట్మాస్పియర్ నెలకొల్పాలని చెప్పారు. త్వరలోనే కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ తరపున అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖలో అమలు చేస్తున్న పది ఉత్తమ విధానాలను సేకరించి, వాటి నుంచి 10 నుంచి 15 వరకు ఉత్తమ విధానాలను క్రోడీకరించి తమ తుది నివేదికలో చేర్చి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. మరొక సమావేశం ఢిల్లీలో ఈ నెల 15, 16 తేదీల్లో ఉంటుందన్నారు. అస్సాం విద్యాశాఖ మంత్రి హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ...కేబ్ ఛైర్మన్ కడియం శ్రీహరి చెప్పినట్లు తాము వెంటన మధ్యంతర నివేదిక అందిస్తామని, తుది నివేదికలో కూలంకుషంగా బాలికల విద్యలో ఉన్న సమస్యలు, వాటిని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలను ప్రాతిపాదిస్తామన్నారు. కచ్చితంగా కేబ్ ఛైర్మన్ కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ బాలికల విద్యపై అత్యుత్తమ ప్రతిపాదనలతో నివేదిక ఇస్తుందన్నధీమా వ్యక్తం చేశారు. జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి నీరాజా యాదవ్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి బేటీ బచావో..బేటీ పడావో నినాదాన్ని నిజం చేసే విధంగా తమ నివేదిక ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బాలికల విద్యను ముందుకు తీసుకెళ్లేందుకు కావల్సిన అన్ని అంశాలతో తన నివేదిక అందజేస్తామన్నారు.

## భారత్ వైపు చూస్తున్న అంతర్జాతీయ సంస్థలు

లక్ష్యాలు, ఆకాంక్షలు ఉన్నతంగా మారాయని, దేశం అభివృద్ధిపథంలో నడుస్తున్నందు వల్లే ఇలా జరుగుతోందని మోదీ అన్నారు. భారతీయులు ఎక్కడ ఉన్నా, పూర్వీకులు మాత్రం తమ అభివృద్ధిని చూసి సంతోషపడుతుంటారని ప్రధాని తెలిపారు. జీవిస్తున్న ప్రాంతంలో మీరు రాజకీయంగా ఎదిగిన తీరు ప్రశంసనీయమని, మీరంతా విధానాలను రూపొందిస్తున్నారని, దీని పట్ల గర్వంగా ఫీలవుతున్నట్లు మోదీ చెప్పారు. రాజకీయాల గురించి మాట్లాడాల్సి వస్తే, ఇప్పుడు తన ముందు ఓ మినీ ప్రపంచ పార్లమెంట్ కూర్చున్నట్లు ఆయన తెలిపారు.

ఢిల్లీలోని ప్రవాసీ భారతీయ కేంద్రంలో భారత సంతతి వ్యక్తులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఆ సమావేశాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. 23 దేశాలకు చెందిన సుమారు 124 మంది ఎంపీలు, 17 మంది మేయర్లు పాల్గొంటున్నారు. కెనడా, బ్రిటన్, ఫిజి, కెన్యా, మారిషస్, న్యూజిలాండ్, శ్రీలంక దేశాలకు చెందిన ఎంపీలు ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. అమెరికా, మలేషియా, స్విట్జర్లాండ్, గుయానా, ట్రినిడాడ్‌లకు చెందిన మేయర్లు హాజరయ్యారు. పర్సన్స్ ఆఫ్ ఇండియన్ ఆర్జిన్(పీఐఓ) సమావేశానికి ఈ సారి అమెరికాకు చెందిన ఎంపీలు పాల్గొనడం లేదు. ప్రతి ఏడాది జనవరి 9వ తేదీన ప్రవాసీ భారతీయ దివస్‌గా సెలబ్రేట్ చేస్తారు.

## ఆధార్‌పై పోరాటం ఆగదు

వ్యతిరేకిస్తున్నారు. ఆమె తన మొబైల్ నంబరును ఆధార్‌కు అనుసంధానం చేయబోనని గతంలో ప్రకటించారు.

# కొండపల్లి, ఇబ్రహీంపట్నంలలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తా

## 2018 డిసెంబర్‌కు మైలవరం నియోజకవర్గానికి కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను తీసుకొస్తా

## జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



ఇబ్రహీంపట్నం : జన్మభూమి పండుగ తరువాత నేనే గ్రామాలలోకి ఎమ్మార్వో, సబ్ కలెక్టర్ ను వెంట తీసుకుని వచ్చి అక్కడికి అక్కడే పట్టాలిచ్చి ఇల్లు కల్పిస్తానని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండపల్లి గ్రామ జన్మభూమిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదిక అని ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవ్వరూ ఖర్చు పెట్టవద్దని ఎవ్వరికి ఇచ్చే అవసరంలేదని ప్రజలకు తెలిపారు. టెక్నాలజీ సుపరిపాలన ద్వారా (ఈ పోజ్ విధానం - వేలిముద్రలు) ద్వారా సంవత్సరానికి 500 కోట్లు ఆదా చేసి మూడేళ్లలో పదిహేను వందల కోట్లతో చంద్రన్న క్రిస్మస్ రంజాన్ సంక్రాంతి కానుకలు ఇస్తున్నామని తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ తో సరికొత్త సాంకేతిక విప్లవం మొదలైందని తొలిసారిగా ఒకే లక్ష్యంతో ఇంటర్నెట్, టెలివిజన్, టెలిఫోన్ సేవలు 49 రూపాయలకే రాష్ట్రం అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సాదికారమిత్రలు ఏ విధంగా పనిచేస్తున్నారన్న విషయం స్వయంగా వారిచే అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాలకార్మికులుగా ఉపయోగించుకుంటే క్షమించరాని నేరం-తల్లిదండ్రులకు ఎన్ని కష్టాలున్నా పిల్లలను స్కూల్‌కు పంపాలి సూచించారు. అనంతరం సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అందజేసారు. 967 మంది విద్యార్థులకు రూ.11,60,400/-ల స్కాలర్ షిప్ లు, మహిళలకు వడ్డీలేని రుణాలు 501 గ్రూపులకు రూ. 26.85లక్షలు, బ్యాంక్ లింకేజి 131 గ్రూపులకు రూ.2 కోట్ల 73లక్షల 45 వేలు చెక్కులను అందజేసారు. నియోజకవర్గంలో నాలుగు వేల ఇళ్లు ఇచ్చానని, ఇంకా కట్టుకునే వారికి అందజేస్తానని తెలిపారు.

**మొర్సుమిల్లి లో**

మైలవరం : మంగళవారం నాడు మండలం లోని మొర్సుమిల్లి లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో ప్రప్రథమంగా వ్యవసాయ రైతులకు పాత 5హ్రా మోటర్ల స్థానంలో కొత్త 5హ్రా మోటర్లు ఉచిత పంపిణీ మరియు అమర్చు పధకము మంత్రి ఉమా ప్రారంభోత్సవం చేశారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలుగు వంటల పోటీలు

విజయనగరం : ఐదోవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ముగింపు రోజైన జనవరి 11న జిల్లా కేంద్రంలో, అన్ని మండలాల్లో మహిళలకు తెలుగు వంటల పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా పర్యాటక అధికారి ఎస్.డి.అనిత తెలిపారు. మా పంటలు - మా వంటలు పేరుతో పట్టణంలోని అయోధ్య మైదానంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి యీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇద్దరు మహిళలు ఒక జట్టుగా ఏర్పడి యీ పోటీల్లో పాల్గొనవచ్చని గృహిణులు, స్వయంశక్తి సంఘాల మహిళలు ఎవరైనా యీ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. 1)అల్పాహారంకు సంబంధించిన వివిధ రకాల వంటకాలు, 2) శాఖాహార, మాంసాహార భోజనానికి సంబంధించిన విభిన్న తరహా వంటకాలు, రుచులు 3) స్వీట్లు(మిఠాయిలు) తయారీలో పోటీలు వుంటాయన్నారు. మండలాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఏ.పి.ఎం. ఒక ప్రజాప్రతినిధి సభ్యులుగా ఉత్తమ వంటల ఎంపికకు ఒక న్యాయనిర్ణేతల కమిటీని ఎంపిడిఓలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో ఒక్కో విభాగంలో ముగ్గురికి చొప్పున మొత్తం తొమ్మిది మందిని ఎంపికచేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచిన జట్టును రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికచేసి పంపించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇతర వివరాలకోసం జిల్లా పర్యాటకశాఖ కార్యాలయం ఫోన్ నెంబరు 08922-272333 లో సంప్రదించాలని సూచించారు. ఈ పోటీల్లో జిల్లాలోని మహిళలంతా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా పర్యాటక అధికారి కోరారు.

## పాడి రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రావులపాలెం : స్థానిక ఏరియా వెటర్నరి ఆసుపత్రి నందు డా॥ పి. నాగమణి సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఉచిత పశువైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భనిర్ధారణ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, యదకు రాని పశువులకు చికిత్స చేసారు. ఈ సందర్భముగా పశు సంవర్ధక శాఖలో అమలు జరుగుతున్న వివిధ పథకాలు క్షీర సాగర్, మన కోడి, సునందిని వంటి వాటి గురించి వివరించారు. ఈ శిబిరంలో అజోల్లా పెంపకంతో లాభాలు, సైకోజి (పాతరగడ్డి) ఊరూరా పశుగ్రాస క్షేత్రాల నుండి సేకరించిన వివిధ రకాల గడ్డి రకాలను ప్రదర్శనలో ఉంచి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా॥ సుమ శంకర్, డా॥ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ సైనికులకు వర్సిటీలో శిక్షణ కల్పిస్తాం

## ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్సిటీ : ఆంధ్ర విశ్వ విద్యాలయంలో భారత్‌కు పొరుగునే ఉన్న వివిధ దేశాల సైనికులకు అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కోర్సులను నిర్వహిస్తామని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశమందిరంలో రక్షణ రంగ ఉద్యోగులకు నిర్వహించిన సర్టిఫికేట్ కోర్సు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు శిక్షణ పూర్తిచేసుకుని మూడవ బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభం అవుతోందన్నారు. త్వరలో భూటాన్ సైనికులు వర్సిటీలో శిక్షణకు హాజరవుతున్నారన్నారు. నేపాల్ సైతం తమ దేశ సైనికులకు విపత్తు నిర్వహణపై శిక్షణ అందించాలని వర్సిటీని కోరిందన్నారు. రక్షణ రంగాలకు అవసరమైన సంపూర్ణ మేధో సహకారాన్ని విశ్వవిద్యాలయం ఎల్లవేళలా అందిస్తుందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో విపత్తులు తరచూ సంభవిస్తున్నాయన్నారు. వీటిని ఎదుర్కోవడానికి తగిన నిర్వహణ విధానాలు, మౌళిక సదుపాయాలకు సమకూర్చుకోవడం ప్రధాన మన్నారు. క్రమబద్ధమైన శిక్షణ దీనికి ఎంతో అవసరమన్నారు. అకడమిక్ డీన్ ఆచార్య కె.నిరంజన్ మాట్లాడుతూ రక్షణ రంగంలో పదవీ విరమణ చేసిన తరువాత నూతన రంగంలో స్థిరపడటానికి వర్సిటీ అందిస్తున్న కోర్సులు ఉపకరిస్తాయన్నారు.కెప్టెన్ జోషి మాట్లాడుతూ బధ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నియమావళి ఉల్లంఘనలు ఎంతమాత్రం ఉపేక్షించరాదన్నారు. విపత్తు మనకు సమయాన్ని ఇవ్వదని, ఎల్లవేళలా సంసిద్ధులుగా ఉండాలన్నారు.

వ్యవసాయ రంగ నిపుణుడు క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విపత్తుల వలన దెబ్బతినే వ్యవస్థల్లో వ్యవసాయం ఒకటన్నారు. దీనికి ప్రాధాన్యత ఇస్తూ సదస్సులో చర్చించడం మంచి పరిణామమన్నారు. దీనిని విస్మరించడం తగదన్నారు. పాలక మండలి సభ్యులు డాక్టర్ కుమార్ రాజ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను, జాతీయ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత విపత్తు నిర్వహణ నిపుణులపై ఉందన్నారు.

కార్యక్రమంలో మెటాలజీ, ఓషనోగ్రఫీ విభాగ ఆచార్యులు సునీత, ఎస్.ఎస్.వి.ఎస్ రామక్రిష్ణ, నాయుడు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రెండో బ్యాచ్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న వీరికి సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.

కార్యక్రమాన్ని ఏయూ రక్షణ రంగ సంయుక్త విద్యా కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ పర్యవేక్షించారు.

# 202 కోట్ల భారీ రికార్డు టర్నోవర్‌తో

## అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ది అడివివరం కో -ఆపరేటివ్ సొసైటీ

సింహాచలం : అడివివరం సహకార పరపతి సంఘం కొత్త రికార్డులు సృష్టిస్తూ 202 కోట్ల బారి టర్నోవర్ తో నూతన విధానాలు అవలంబిస్తూ అధ్యక్షులు కర్రి స్వామి వారి పాలకవర్గ సభ్యుల మరియు సిబ్బంది తో నిరంతరం పర్యవేక్షిస్తూ నూతన వరవడి సృష్టిస్తున్నారు. స్థానిక బృందావనం కల్యాణ మండపం నందు మహాజన సభ అద్యక్షులు కర్రి స్వామి అధ్యక్షతన జరిగినది . మొదటగా బ్యాంక్ సెక్రటరీ కృష్ణ మాచార్యులు 2016 -17 ఆడిట్ రిపోర్టు చదివి ఆ సంవత్సరం కు వచ్చిన 1 0 లక్షల 65 వేళ్ళ 555 రూపాయలు లాభాన్ని బైలా ప్రకారం ఈ నెల 10 వ తారీఖున డివిడెంట్ పంపిణీ చేయనున్నట్టు సెక్రటరీ తెలిపారు. 201త్రీ లో 52.5 కోట్ల ఫిక్స్డ్ డిపాసిట్లు ఉండగా 2017 నాటికి 91 .80 కొట్ల కు చేరుకుందని తెలిపారు .85 % రుణాల వసూళ్లు జరిగిందని, డివిడెంట్లు కు వచ్చేవారు విధిగా ఆధార్ మరియు ఐ డి కార్డ్ లను వెంట తేవాల్సిందిగా కోరారు .సభ్యుల అడిగిన ప్రశ్నలకు కర్రి స్వామి గారు సమాధానం ఇస్తూ

డిపాజిట్ బాండ్ మచురిటీ అయినా వెంటనే వారికి నోటీసు ద్వారా తెలియచేస్తూ నూతన విధానం తీసుకు వచ్చాం అని కొత్త ఋణములు ఇచ్చేందుకు సిద్ధం అని తీసుకున్న రుణాలు సకాయలం లో చెల్లించాలని మోర్ట లోన్స్ 3 నుంచి 5 లక్షలకు పెంచామన్నారు . ఇంకా కాతధారులు కొరకు స్వయపింగ్ మెషిన్ మరియు ఈ సి ఎస్ విదానం క్రొత్తగా ప్రవేశ పెడుతున్నాము అని సభ్యులకు వాటిని ప్రదర్శించి ఎలా ఉపయోగ పడతాయో వివరించారు .బంగారు ఋణములు పై 16 శాతం వడ్డేని 15 శాతం కి తగ్గిస్తున్నాం అని కొందరు ఖాతా దారులు జాతీయ బాంక్ ల వలే వడ్డీ తగ్గించాలని ,అలాగే సంఘానికి మహిళా బ్యాంకు ,పెట్రోల్ బంక్,సూపర్ మార్కెట్ ఏర్పటు చేయాలనీ కోరగా తప్పకుండా ప్రయత్నిస్తాం అని అద్యక్షులు తెలుపు తూ ప్రహ్లాద పురం సొంత భవనం , సీనియర్ సిటిజన్స్ కి ప్రేత్యేక వడ్డీ పై ప్రయత్నిస్తాం అని అద్యక్షులు కర్రి స్వామి ు తెలి పారు .ఈ మహాజన సభలో ఉప అద్యక్షులు రాజనాల సత్తిబాబు డైరెక్టర్లు గంట్ల కి ర న్ ,కొలుసు గురునాధ్ , గణేష్ ,, కొరడా ఈశ్వర రావు తదితర పాలక వర్గ సభ్యుల పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విదానాలను మానుకోవాలి



మాడుగుల : ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విదానాలను మానుకోవాలని మాడుగుల జెడ్పిటిసి సభ్యురాలు గొల్లవిల్లి ప్రభావతి తెలిపారు.మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం పెన్షన్ సాధనా సమితి నిర్వహించిన దర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన సిపిఎస్ విదానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.


## భారత పార్లమెంటు
## (స్పీకరు అధ్యయన చొరవ)

## పార్లమెంటరీ థీమ్‌లపై లోక్‌సభ రీసెర్చ్ ఫెల్లోషిప్‌లు

పార్లమెంటరీ థీమ్‌లపై ఉత్తమ ప్రమాణాల అధ్యయనము కొరకు లోక్‌సభ సెక్రటరీయేట్ రీసెర్చ్ ఫెల్లోషిప్‌లు మంజూరు చేసింది.

- 2018- 19 సంవత్సరానికి 25 రీసెర్చ్ ఫెల్లోషిప్‌లకై దరఖాస్తుల ఆహ్వానము
- భారత పార్లమెంటు సంబంధిత సబ్జెక్టులపై అసలైన అధ్యయనాలను ప్రోత్సాహము మరియు మద్దతుకై గరిష్టంగా రూ. 10 లక్షలు (భవిష్యత్ అవసరాలకై రూ. 50,000 అదనపు అలవెన్సు) అందించబడును.
- ఫెల్లోషిప్పు కాల పరిమితి 2 సంవత్సరాలు
- దరఖాస్తులు హార్డ్ కాపీ అలాగే ఇ-మెయిల్ ద్వారా క్రింది చిరునామాకు పంపగలరు.

**ది డైరక్టర్**
**లోక్‌సభ సెక్రటరేట్**
**గది నెం. ఎఫ్-121, పార్లమెంటరీ లైబ్రరీ భవనము,**
**న్యూఢిల్లీ - 110001**
**ఇ-మెయిల్:** sricell-lss@sansad.nic.in

- వివరణాత్మక సూచనలు, నియమాలు, దరఖాస్తు ఫారంలు తదితరములు http://lokasabha.nic.in మరియు http://sri.nic.in లో లభించును.
- దరఖాస్తులు స్వీకరణకు గడువు తేది **10 జనవరి, 2018 నుంచి 31 జనవరి, 2018**నకు పొడిగించబడినది.

**davp 31201/11/0021/1718**


# సంక్షేమ పథకాల అమలే టిడిపి ధేయ్యం



కంచరపాలెం : 37 వార్డ్ పరిధి లో గల బాపూజీనగర్ గ్రామం కమ్యూనిటీ హాల్ లో జన్మభూమి మన ఊరు 5 వ విడత 8 వ రోజు జరిగినది. ఈ కార్యక్రమం నకు 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జన్మ భూమి కమిటీ సభ్యులు ఐయిన శ్రీ గంకల అప్పారావు గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ముందు గా ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు .అనంతరం టెలీకాన్ఫెరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు సందేశాన్ని వినిపించారు. అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం విషయమై ప్రశంసించారు , ప్రజాసేవ సేవలో టెక్నాలజీ వినియోగం లో దేశం లో నే ఆంధ్రప్రదేశ్ ఆదర్శం గా ఉందని, 20 వేళా సీసీ కెమెరా లు అనుసంధానం చేసి ప్రభుత్వం శాఖల పని తీరును,సంక్షేమ పథకాల అమలు నేరు గా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పర్యవేక్షణ 61 లక్షలకు పై గా ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ 2000 మంది ఉద్యోగులతో ప్రారంభించడమైనది. అంతేకాకుండా ఖజా ఫైబర్ నెట్ ,కోరే డాష్ బోర్డు , గూగుల్ ఎక్స్ , ఆధార్ వేలిముద్ర తో లబ్ది దారులకు నేరు గా రేషన్, ఫెన్షన్,ఉపాధి హామీ వేతనం , చంద్రన్న భీమా ,సౌకర్యం కల్పించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషి ని కొనియాడారు . మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మన రాష్ట్రానికే గర్వకారణమని అందుకు అయన చేస్తున్న కృషి మనం అందరం అభినందించాలి ఈ కార్యక్రమం లో జన్మ భూమి కమిటీ సభ్యులు ,జి.వి.ఎం.సి సిబ్బంది ,డ్వాక్రా మహిళలు , గ్రామం సభ్యులు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్ని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

### 37వవార్డులో జన్మభూమి మన ఊరు

విశాఖపట్నం : 37 వార్డ్ పరిధి లో గల బాపూజీనగర్ గ్రామం కమ్యూనిటీ హాల్ లో జన్మభూమి మన ఊరు 5 వ విడత 8 వ రోజు జరిగినది .ఈ కార్యక్రమం నకు 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జన్మ భూమి కమిటీ సభ్యులు ఐయిన గంకల అప్పారావు అధ్యక్షత వహించారు. అనంతరం టెలికాన్ఫెరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని వినిపించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ సుపరిపాలన -టెక్నాలజీ వినియోగం విషయమై ప్రశంసించారు , ప్రజాసేవ సేవలో టెక్నాలజీ వినియోగం లో దేశం లో నే ఆంధ్రప్రదేశ్ ఆదర్శం గా ఉందని ,20 వేళా సీసీ కెమెరా లు అనుసంధానం చేసి ప్రభుత్వం శాఖల పని తీరును,సంక్షేమ పథకాల అమలు నేరు గా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పర్యవేక్షణ 61 లక్షలకు పై గా ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ 2000 మంది ఉద్యోగులతో ప్రారంభించడమైనది .అంతేకాకుండా ఫైబర్ నెట్ ,కోరే డాష్ బోర్డు ,గూగుల్ ఎక్స్ , ఆధార్ వేలిముద్ర తో లబ్ది దారులకు నేరు గా రేషన్, ఫెన్షన్,ఉపాధి హామీ వేతనం , చంద్రన్న భీమా ,సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జన్మ భూమి కమిటీ సభ్యులు జివియంసి సిబ్బంది ,డ్వాక్రా మహిళలు, గ్రామం సభ్యులు పాల్గొన్ని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ప్రశాంతి పాలిటెక్నిక్ సేవా శిబిరాలు




అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులు దుప్పితూరు గ్రామంలో మంగళవారం ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహించారు. 7 రోజుల పాటు జరిగే ఈ శిభిరాలలో ఇంటింట సర్వే, విద్యా వికాశం, క్రీడలు, ఆరోగ్యం, పారిశుద్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రమ్ అధి కారి ఉమా మహేశ్వ రావు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు.

అలాగే గ్రామంలో వీధులను పరిశుభ్రంచేసారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ప్రగడ రాము, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ దేశంశెట్టి ఎల్లయ్యానాయుడు, దేశంశెట్టి శంకరరావు, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వచ్చినవారు అధైర్యపడరాదు

## సినీ నటి, రొమ్ము క్యాన్సర్ ప్రచారకర్త, లైఫ్ ఎగైన్ వ్యవస్థాపకులు -గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న సినినటి గౌతమి

పరవాడ: మనిషి ఎప్పుడు అధైర్యపడరాదు. నిత్యం సంతోషంగా ఉండాలి. రోగం వచ్చిన తర్వాత వైద్యం చేయించుకునే కంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సినీ నటి, రొమ్ము క్యాన్సర్ ప్రచారకర్త గౌతమి అన్నారు.పరవాడ మండలం గోర్లివాని పాలెం పంచాయితీ బసవతారకరామనగర కోలనీ లో గల కమ్యూనిటి హాలులో మంగళవారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహనసదస్సుఅహరభద్రతసలహామండలసభ్యుల ు పైలసన్యాశిరాజుఅధ్యక్షతనజరిగినఈకార్యక్రమానికీలైఫ్ ఎగైన్ ఫౌండేషన్ వ్యవస్థాకురాలు సినీ హీరోయిన్ గౌతమి ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడూతూ రోగం వస్తే 'ఒకరికి ఒకరు -అందరికోసం అందరం ' అండగా నిలవాలని పిలుపు నిచ్చారు ,మన దేశం లోని పంజాబ్ రాష్ట్రం లో కేన్సర్ రోగులు ఎక్కువగా ఉన్నారన్నారు. ఎంపిక చేసుకొన్న వైద్యునిపై పూర్తి నమ్మకం కలిగిఉండాలన్నారు, లేకపోతే ఎన్ని మందులు వాడిన పనిచేయవన్నారు, రహదారులు ప్రక్కన అమ్మే చిరుతిళ్ళు తగ్గించాలన్నారు. ఆనంతరము కమ్యూనిటి హాలు ప్రాంగములో మొక్కలు నాటారు,ఈకార్యాక్రమానికి పెందుర్తి నియోజక వర్గ ఇన్ చార్జి బండారు అప్పల నాయుడు, బి.వి. రమణమూర్తి, జిల్లాతెలుగుయువతఅర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్న, తెలుగు యువత అథ్యక్షులు గొర్లిగోపి, కూండ్రపు సోమునాయుడు, మరియు అదిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


**పుదుచ్చేరి ప్రభుత్వము**
**యానాం డివిజన్**
**ప్రజాపనుల శాఖ**

నెం. 822/పి.డబ్ల్యు/ఇఇ/డి.బి./2017-18 యానాం, తేది :8.1.2018

**ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన**

భారత రాష్ట్రపతి తరపున, అర్హులైన కాంట్రాక్టర్లు /సంస్థల నుండి, యానాంలోని ప్రజాపనులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు ఈ క్రింది పనులు చేయు నిమిత్తము ఇ-టెండరు ద్వారా ఆహ్వానిస్తున్నారు.

| టెండరు నెం. | పని వివరము | సుమారు పని విలువ | ఎర్నెస్టు మనీ డిపాజిట్ | టెండరు ధరావత్తు |
|---|---|---|---|---|
| 90/ఇఇవై/ 2017-18 | యానాం ఫ్రాన్స్‌తిప్పలో ఫెర్రిరోడ్ క్యాజ్‌వే వద్ద క్రీక్ మీదుగా కాలినడక వంతెన నిర్మించుట. | ₹45,65,570/- | ₹91,331/- | ₹500/-+ జియస్‌టీ @5% |

టెండరు నోటీసు పూర్తి వివరములతో download చేసుకొనుటకు www.etenders-pwdpondy.in నుండి పొందవచ్చును. ikey మరియు డిజిటల్ సంతక పత్రములు పొందిన కాంట్రాక్టర్లు మాత్రమే పైవివరములు వెబ్‌సైట్ నుండి పొందగలరు. రిజిస్ట్రేషన్ పత్రము ఈ వెబ్‌సైట్ నందు లభించును.

1) టెండరు డాక్యుమెంటు : 12-01-2018 న ఉ॥ 10.00 గం॥ల నుండి 23-01-2018 సా॥ 4.00 గం॥ల వరకు వెబ్ సైట్‌నందు లభించును.

2) ఇ-టెండరు దాఖలు చేయు తేది మరియు సమయము : 25-01-2018 న సా॥ 3.30 గం॥ల వరకు

3) టెండరు తెరుచు తేది మరియు సమయము : 25-01-2018 న సా॥ 4.00 గం॥లకు

ఇ-టెండర్ యొక్క పూర్తి వివరములు మరియు సహాయ సహకారముల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లు ద్వారా "KEONICS" వారిని సంప్రదించండి. ఫోన్ నెం.09865370307/09952787829/080-40482000.

ఇ-రుసుము చెల్లించుటకును మరియు సహాయ సహకారముల కొరకు ఈ క్రింద నుదహరించిన ఫోన్ నెంబర్లు ద్వారా "AXIS BANK" వారిని సంప్రదించండి ఫోన్ నెం.8098602092/0413-2227312/ 0413-2227223.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

# విజయభాను సంపాదకీయం

## అందరి బాధ్యత

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎట్టకేలకు అనుమతి లేకుండా వాడుతున్న లౌడ్ స్పీకర్లను తొలిగించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టక తప్పలేదు. అనుమతిలేని లౌడ్‌స్పీకర్లను తొలిగించాలంటూ హైకోర్టు లక్నో బెంచి గత నెల ఇరవయ తేదీన యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల పదిహేనవ తేదీలోగా అనుమతిలేని లౌడ్‌స్పీకర్లను తొలిగించాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించింది. దేవాలయాలు, మసీదులు, చర్చిలతో సహా అన్ని ప్రదేశాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. సామాజిక ప్రదేశాలలో ఎక్కడైనా లౌడ్‌స్పీకర్లను అనుమతి లేకుండా ఉపయోగిస్తున్నట్టయితే, వారికి దరఖాస్తు పత్రాలు ఇచ్చి, గడువులోగా అనుమతి తీసుకోమని సూచిస్తారు. ఏదైనా ఏ ఆవరణలోనైనా లౌడ్ స్పీకర్ పెట్టుకుంటే, పరిసర శబ్ద స్థాయి కన్నా పది డెసిబెల్స్ మించి ధ్వని ఉండకూడదు. ఈ నిబంధనలను పాటిస్తే శబ్దం ఆ ఆవరణను దాటి బయటికి వినిపించదు. కోర్టు ఆదేశాలు గతంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఉన్నాయి. సమావేశాలను నిర్వహించుకునే వారి సౌకర్యానికి ఇబ్బంది కలుగకుండానే, మిగతా ప్రజల హక్కులను కాపాడే విధంగా నిబంధనలు ఉన్నాయి. కానీ వీటిని ఇంతకాలం అమలు చేయడానికి ప్రభుత్వాలు ఆసక్తి చూపలేదు. కానీ కాలానుగుణంగా ఇదొక పెద్ద సమస్యగా ముందుకు రావడంతో న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవలసి వచ్చింది.

శబ్ద కాలుష్యాన్ని కట్టడి చేయడానికి కేంద్రం 2000 సంవత్సరంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ ఒక న్యాయవాది దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఆధారంగా చేసుకొని న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, అబ్దుల్ మొయిన్‌తో కూడిన ధర్మాసనం యూపీ ప్రభుత్వానికి తాజా ఆదేశాలు జారీ చేసింది. శబ్ద కాలుష్యం లేకుండా జీవించేహక్కు, నిద్రపోయే హక్కు రాజ్యాంగంలోని 21వ అధికరణానికి రెండు పార్శ్వాలన్న పిటిషనర్ వాదనను ధర్మాసనం పునరుద్ఘాటించింది. అనుమతి లేని లౌడ్ స్పీకర్లను తొలిగించి ఫిబ్రవరి ఒకటవ తేదీలోగా తమకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలో అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, వ్యక్తిగతంగా హాజరు కావలసి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు ఉపయోగించ కూడదు. రాత్రి పదిగంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు వాటిని వాడకూడదు. సాంస్కృతిక ఉత్సవాల వంటి సందర్భాలలో రాత్రి పదిగంటల వరకు లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అనుమతి ఇచ్చినా, ఆ మినహాయింపు ఏడాదికి పదిహేను రోజులకు మించకూడదు. ఈ సందర్భంగా కూడా నిర్దేశిత నియమాలను ఉల్లంఘించకూడదు. లౌడ్ స్పీకర్ల వాడకం వల్ల శబ్ద కాలుష్యం పెరుగుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడం లేదని న్యాయస్థానం తప్పు పట్టింది. న్యాయస్థానం కఠినంగా ఆదేశాలు జారీ చేయడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికార బృందాలను ఏర్పాటు చేసి, లౌడ్‌స్పీకర్లపై చర్యలు తీసుకుంటున్నది. అనుమతి తీసుకున్న లౌడ్‌స్పీకర్లకు నెంబర్లు కేటాయించి, నియంత్రించాలని నిర్ణయించింది.

శబ్ద కాలుష్యం వల్ల అనేక మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయి. తాత్కాలిక, దీర్ఘకాలిక అనారోగ్యం ఏర్పడుతుంది. వినికిడి లోపం సాధారణంగా ఏర్పడే ముప్పు. శబ్దకాలుష్యం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఏకాగ్రత దెబ్బతింటుంది. ప్రవర్తనాసరళి మార్పు చెందుతుంది. హైపర్‌టెన్షన్, గుండె వ్యాధులు రావచ్చు. నిద్రలేమి అనేక సమస్యలకు దారితీస్తుంది. అయినా సమస్య తీవ్రతను సమాజం ఇంకా గుర్తించలేదు. శబ్ద కాలుష్యం పరిశ్రమల మూలంగా లేదా సామాజిక కార్యక్రమాల వల్ల ఏర్పడవచ్చు. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం నిబంధనలను రూపొందించినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. ప్రజల కు, ప్రభుత్వాలకు వీటిపై ఇందుకు సంబంధించిన స్పృహ కొరవడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తరగతి గదిలో, నిద్రపోయే గదిలో ఏస్థాయిలో శబ్దం మించకూడదో నిర్దేశించింది. 1981 నాటి కాలుష్య నియంత్రణ చట్టం మితిమీరిన శబ్దాన్ని వాయు కాలుష్యంగా గుర్తించింది. దేశ వ్యాప్తం గా పలు నగరాలలో సంబంధిత పరికరాలను అమర్చి శబ్దకాలుష్యాన్ని నమోదు చేస్తున్నారు. కానీ ఈ కాలుష్యాన్ని అరికట్టే విషయంలోనే ప్రభుత్వాలు సఫలం కావడం లేదు. అందుకే యూపీ న్యాయస్థానం కఠినంగా ఆదేశాలు జారీ చేయాలసి వచ్చింది. శబ్ద కాలుష్యాన్ని ఏ సామాజికవర్గానికి వ్యతిరేకమైనదిగా భావించ కూడదు. మన చర్యల వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగకూడదనే ఆధునిక విలువను గౌరవించడం అందరి బాధ్యత.

# బాహుబలి కలశాలకు భలే డిమాండు!

## - ఫిబ్రవరి 17 నుంచి గోమతేశ్వరుడి మహామస్తకాభిషేకాలు




బెంగళూరు: కర్ణాటకలోని హాసన జిల్లా శ్రవణ బెళగొళ పట్టణంలోని వింద్యగిరిపై కొండపై వెలసిన మానవతా మూర్తి- బాహుబలి- గోమతేశ్వరుడి మహా మస్తకాభిషేకాలు వచ్చే నెల 17 నుంచి 25 వరకూ జరగనున్నాయి. ఈ అభిషేకాల్లో పాల్గోనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జైన భక్తులు ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ప్రతి పన్నెండేళ్లకోమారు అంగరంగ వైభవంగా నిర్వహించే మహా మస్తకాబి షేకోత్సవంలో బాహుబలి మూర్తిని వివిధ ద్రవ్యాలతో అభిషే కించిన వారు జన్మ ధన్యమైనట్లు భావిస్తారు. గోమతేశ్వరుడి వైభవోపేత విగ్రహాన్ని అభిషేకించే పవిత్ర జల కలశాలకు ఎనలేని గిరాఖి. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని మత నిర్వా హకులు మత ప్రచారంతో పాటు సంక్షేమ కార్య క్రమాలకు వినియోగి స్తుంటారు. ఫిబ్రవరి 21న స్వామి అభిషేకాన్ని ప్రవాస భారతీ యులకు పరిమితం చేశారు. ఫిబ్రవరి 17న- తొలిరోజు 108 కలశాలతోనే పూజ చేస్తారు.

# నేటి నుంచి ఐఐటీ మద్రాసులో సారంగ్ 2018

చెన్నై : ఐఐటీ మద్రాసులో సారంగ్ 2018 పేరిట వార్షిక సాంస్కృతికోత్సవాలు ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఐఐటీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. ప్రతి ఏడాది ఈ వేడుకల్లో వందకుపైగా ప్రదర్శనలు ఉంటాయని ప్రతినిధులు పేర్కొన్నారు. 500 కళాశాలల నుంచి దాదాపు 75వేల మంది పాల్గొంటారని చెప్పారు. బ్రిటిష్ కౌన్సిల్‌కి చెందిన సంచాలకులు అలన్ జెమ్మెల్‌గానీ, దక్షిణ భారత సంచాలకులు మీ క్విబార్కర్‌లుగానీ కార్యక్రమానికి విచ్చేస్తారన్నారు. మిక్స్ ది సిటీతో వేడుకలు ప్రారంభ మవుతాయి. ఆ రోజున జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రకాష్ హరిహరన్ (మాండొలిన్), వివేక్ ఆనంద్ (గిటార్), అనిల్ శ్రీనివాసన్ (పియానో), పద్మ శంకర్ (వయొలిన్), పాల్ జాకబ్ (బాస్ గిటార్), ఎ.సామ్రాజ్‌ల పెరిమళ్లం డ్రమ్స్ వంటి ఆరు రకాలైన పరికరాల వాయిద్యంతో మిశ్రమ కార్యక్రమం అందరినీ ఆకట్టుకోనుందని వివరించారు. అనంతరం రష్యన్ క్లాసికల్, ఫోక్ నృత్యాలు జరుగుతాయన్నారు. అనంతరం జాతీయ పురస్కార గ్రహీత, కర్ణాటక సంగీత విద్వాంసుడు ఉన్నికృష్ణన్ గాత్రం ఉంటుందని పేర్కొన్నారు. ఐఐటీ సంచాలకులు భాస్కర్ రామమూర్తి పాత్రికేయులతో మాట్లాడుతూ... దక్షిణ భారతంలో ఉండే వారికి సారంగ్ ఒకరకంగా చెప్పాలంటే దిగ్గజమైన పండుగ లాంటిదని అభివర్ణించారు. విద్యార్థు లకు కొత్త అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రద్ధా శ్రీనాథ్, సాగరిక ఘోష్, మల్లికా దుయా, సోమ్‌దేవ్ దేవరామన్, మేథా పాట్కర్, అమల్ నీరద్, విక్రం వేద ఫేం పుష్కర్, గాయత్రి తది తరులు ప్రసంగిస్తారని చెప్పారు. సాంస్కృతిక సలహాదారు, ప్రొఫెసర్ నందితా దాస్ గుప్తా ఈ కార్యక్రమానికి ఉన్న విశిష్టతను వివరించారు. 11న నృత్య పోటీలు, కొరియో నైట్ వంటివి జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో డీన్ ఎమ్మెస్ శివకుమార్ కూడా విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

## అమెరికాకు గట్టి షాకిచ్చిన ఇండియా



జెనీవా : పలు రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు తలుపులు బార్లాగా తెరిచే భారత్.. సౌర శక్తి (సోలార్ ఎనర్జీ) విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరించింది. అమెరికాలో తయారయ్యే సోలార్ సెల్స్, మాడ్యుల్స్‌ల దిగుమతిపై విధించిన ఆంక్షలు ముమ్మాటికి సరైనవేనని పేర్కొంది. డబ్ల్యూటీవో నిబంధనల ప్రకారం సౌరశక్తి ఉత్పత్తి పరికరాల సరఫరా ఒప్పందాలను భారత్ ఉల్లంఘించిందని అమెరికా ఆరోపించగా, అసలు తప్పు అమెరికాదేనని భారత్ వాదించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీవో) ఈ మేరకు సోమవారం ఒక ప్రటకనలో ఈ వివరాలను పేర్కొంది.

ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యురాలైన భారత్ ఆ సంస్థ నిబంధనల ప్రకారం అమెరికాకు చెందిన సోలార్ పరికరాల సంస్థల కార్యకలాపాలకు అనుమతి ఇచ్చింది. అయితే, విదేశీ కంపెనీల పోటీ ఎక్కువ కావడంతో దేశీయ సోలార్ ఎనర్జీ కంపెనీలు, పరికరాల తయారీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో భారత ప్రభుత్వం.. సోలార్ ప్యానెళ్లలోని మాడ్యుల్స్, సెల్స్‌లు ఇక్కడ తయారుచేసినవే అయి ఉండాలని నిబంధన తీసుకొచ్చింది. భారత్ నిబంధనను తప్పుపడుతూ 2013లో అమెరికా.. డబ్ల్యూటీవో ఆధ్వర్యంలోని వాణిజ్య కోర్టు(జెనీవా)ను ఆశ్రయించింది. సుదీర్ఘంగా సాగిన వాదో పవాదాల్లో ఇరుదేశాలు తమతమ వాణిని వినిపించాయి.

# రాత్రిపూట ఉద్యోగాలతో మహిళలకు క్యాన్సర్ ముప్పు!



బీజింగ్: మహిళలూ జాగ్రత్త..! రాత్రిపూట ఉద్యోగాలుచేస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. చైనాలోని సిచుయాన్ వర్సిటీ నిపుణులు దీన్ని చేపట్టారు. ఇదివరకు నిర్వహించిన 61 పరిశోధనల ఫలితాలను వారు విశ్లేషించారు. మొత్తంగా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, ఆసియా ప్రాంతాలకు చెందిన 39,09,152 మంది సమాచారం పరిశీలించారు. వీరిలో 1,14, 628 మంది క్యాన్సర్ బాధితులున్నారు. దీర్ఘ కాలం రాత్రిపూట ఉద్యోగాలతో చుట్టుముట్టే 11 రకాల క్యాన్సర్ల ముప్పుపై పరిశోధకులు ప్రధానంగా దృష్టికేంద్రీకరించారు. దీంతో మిగతా వారితో పోలిస్తే రాత్రిపూట ఉద్యోగాలుచేసే మహిళల్లో 19 శాతం క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటోందని వెలుగులోకి వచ్చింది. ఈ ముప్పుల్లో 41 శాతంతో చర్మ క్యాన్సర్ మొదటి స్థానంలో ఉంది. రొమ్ము (32 శాతం), జీర్ణాశయ (18 శాతం) క్యాన్సర్ ముప్పులూ గణనీయంగానే పెరుగుతున్నట్లు తేలింది.

రొమ్ము క్యాన్సర్ ముప్పు మాత్రం ఉత్తర అమెరికా, ఐరోపాల్లో ఎక్కువగా కనిపిస్తోందని పరిశోధకులు తెలిపారు.

# సమయం కవి

## చంద్రన్న-చంద్రుడు

ఆలనలోనా!...
పాలనలోనా! ...
చుక్కలలోనా!...
చంద్రుని వోలే;
చల్లని పాలన
నువ్వేనన్నా!
చంద్రన్నా!... ॥ఆలన॥
చీకటి లోకాన్ని చీల్చి
వెలుగులు జిమ్మే
పూర్ణచంద్రుడవు నువ్వేనన్నా!
చంద్రన్నా... ॥ఆలన॥
నీ చరితములోనా!
సునామి చెలరేగి భీవత్సానికి,
ఆంధ్రావనిని- భూతలస్వర్గముగా
మార్చావన్నా!
చంద్రన్నా... ॥ఆలన॥
విభజన - విషకల్లోలమున
అరణ్య వాసానికై బయలుదేరినట్లు
బయలుదేరి
అమరావతి రాజస్థాపన చేసే
మూల పురుషుడు నువ్వేనన్నా!
చంద్రన్నా!... ॥ఆలన॥
పథకాల-ప్రయోగశాలను నెలకొల్పి
ప్రదముడు - ప్రముదడవునువ్వేనన్నా!
పేదలకు నీ పథకాలు
శ్రీరామరక్షగా నిల్చాయన్నా!
చంద్రన్నా!... ॥ఆలన॥
ప్రజలే నీ కవచముగా నిల్చితే;
కవచకుండలాలు(బుల్లెట్ ప్రూఫ్) నీకెలనన్నా!
చంద్రన్నా!.... ॥ఆలన॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : ధనుర్మాస; తిథి : నవమి రా.9.07;
చిత్ర ఉ.7.18; ప.వ.1.09ల 2.49.

బుధవారం
10-01-2018

**మేషం** : లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్టలేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. **కన్య** : బంధుమిత్రులను కలుసు కుంటారు. ఆనందం కలుగుతుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయ త్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభించినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణ యాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.



# త్రినేత్రున పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి

## సంకీర్తన

త్రినేత్రుడైన పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి. ఆమెను మనసారా పూజిస్తే భయం కరమైన కాల సర్పదోషాలు కూడా తొలగిపోతాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై వెలసిన ఆమె యుగయుగాలుగా భక్తులను తన చల్లనిచూపులతో సంరక్షిస్తున్నారు. ఆమె దయ వుంటే చాలు ఏమైనా సాధించవచ్చని కోట్లాదిమంది భక్తుల నమ్మకం. సర్పాలకు మానవులు తెలిసిగానీ తెలియక గానీ చేసిన పాపాలను అమ్మను స్మరిస్తేనే పొగొడుతుంది. అందుకనే కాలసర్ప దోష నివారణకు ఆ మాతను ప్రార్థిం చాలి. అమ్మవారిని నిత్యం కొలిస్తే సకల సంపదలకు ఎటు వంటి లోటు వుండదని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

సర్పరక్షకురాలు

మాతా మానసదేవి అన్న వాసుకి. ఆమెను జరత్కారువు అనే మహర్షికిచ్చి వివాహం చేస్తారు. ఆమెకు మరోపేరు కూడా జరత్కారువు కావడం గమనార్హం. ఈ దంపతులకు అస్తీకుడు అనే పుత్రుడు జన్మిస్తాడు. ఒక రోజున జనమజేయ రాజు సర్పయాగం ప్రారంభిస్తాడు. తన తండ్రి%న పరీక్షిత్తు మహారాజును తక్షకుడు అనే నాగు చంపడంతో ఆయన ఆగ్రహం చెంది ఈ యాగం నిర్వహిస్తాడు. రుత్వికుల మంత్ర పఠనంతో భూమండలం మీద వున్న వేలాది నాగులు వచ్చి యాగంలో పడిపోవడం ప్రారంభించాయి.

నాగులలో శ్రేష్టుడె%న వాసుకి భీతిల్లితుండటంతో సోదరి మానసదేవి తన కుమారుడె%న అస్తీకుడిని యజ్ఞం నిలిపివేసేందుకు పంపుతుంది. అస్తీకుని తల్లి నాగ స్త్రీ, తండ్రి బ్రాహ్మణ మహర్షి. ఒకే పేరుతో వున్న దంపతుల పిల్లలే యాగాన్ని నిలిపివేసేందుకు అర్హులు అని తెలియడంతో అస్తీకుడు ఆ కార్యాన్ని నెరవేర్చగలడని తల్లి భావించింది. యాగ ప్రదేశానికి వెళ్లిన అస్తీకునికి జనమ జేయుడు సాదరంగా స్వాగతం పలుకుతాడు. ఏం కావాలో కోరుకోమన్న రాజును ఆయన తక్షణమే యాగాన్ని నిలిపివేయమని విన్నవిస్తాడు.

దీంతో మాటకు కట్టుబడిన జనమజేయుడు వెంటనే యాగాన్ని నిలిపివేయడంతో సర్పసంహారం నిలిచిపోయింది. దీంతో నాగజాతి అస్తీకునికి కృతజ్ఞతలు తెలిపింది.

అందరూ ఆయన తల్లి మానసదేవి సమక్షానికి చేరుకొని నాగులను కాపాడినందుకు భక్తితో ప్రణమిల్లారు. సర్పజాతిని సంరక్షించిన మాతా మానసాదేవి అంటే నాగులకు విశిష్టమైన గౌరవం. అందుకే ఆమెను పూజిస్తే అన్ని సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానలేమికి కూడా కాలసర్పదోషం కారణమని చెబుతారు. అందుకనే ఆ మాతను పూజిస్తే సంతానఫలం కలుగుతుంది.

బిల్వ పర్వతంపై ఆలయం

హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై అమ్మవారి ఆలయం వుంది. ఆలయాన్ని సిద్ధపీఠంగా వ్యవహరిస్తారు. సమీపంలోనే మాయాదేవి ఆలయం, చండీదేవి ఆలయాలు వున్నాయి. మూడు ఆలయాలు శక్తిపీఠాలు కావడం విశేషం. పర్వతంపై వున్న అమ్మవారి సన్నిధికి చేరుకోవాలంటే మెట్ల మార్గం లేదా రోప్‌వే వుంది. రోప్‌వేలో వెళ్లే సమయంలో గంగానది పరివాహక సుందరదృశ్యం మనకు అలౌకిక దివ్యానుభూతిని మిగుల్చుతుంది.

సన్నిధానంలో మాత మానసదేవిని సందర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వున్న వృక్షానికి దారాలు కట్టి తమ కోరిక నెరవేర్చాలని వేడుకోవాలి.

అమ్మవారి అభీష్టంతో కోరికలు నెరవేరిన అనంతరం తిరిగిఆలయాన్ని దర్శించుకోవాలి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### టీడీపీ వాట్సాప్ గ్రూపులో అసభ్య వీడియోలు
### అసభ్య వీడియోలను అప్లోడ్ చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్

పెదపూడి:తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గం రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ అధికారికంగా వాట్సాప్ గ్రూపు నిర్వహిస్తున్నారు ఇందులో మహిళా కౌన్సిలర్లతో పాటు తెలుగు మహిళా నేతలు ఇతర పట్టణ ప్రముఖులు నియోజకవర్గ ప్రముఖులు ఈ వాట్సాప్ గ్రూప్ లోనే ఉన్నారు ఇలాంటి గ్రూప్ లో సోమవారం సాయంత్రం మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజు అకౌంట్ నుండి వచ్చిన అస్లీల వీడియోలు హల్ చల్ చేస్తున్నాయి మహిళలు ఉన్న ఈ గ్రూపు లో ఇలాంటి పోస్టు పెట్టడం పై తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు ఇలాంటి వ్యవహారం ఇటీవల నంద్యాలలో జరిగింది అక్కడ కూడా మున్సిపల్ చైర్మన్ అప్పట్లో మున్సిపల్ కౌన్సిలర్లతో ఉన్నటువంటి గ్రూపులో ఇలాంటి వీడియోలు పోస్ట్ చేశారు అప్పట్లో తెలుగుదేశం నేతల మీద వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో కలకలం రేపింది దీనిపై పోలీసు కేసులు కూడా నమోదుచేశారు.

# ఈనెల14న శ్రీ గోదాదేవి కళ్యాణం

విశాఖపట్నం : అల్లిపురం వేంకటేశ్వరమెట్ట దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ గోదా దేవి కళ్యాణం నిర్వహించచున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె. శిరీష పత్రికా ప్రకటనలో తెలిపారు. శ్రీ గోదా దేవి కళ్యాణోత్సవాన్ని శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి అనంత పద్మనాభాచార్యులు నిర్వహిస్తారు. శ్రీ గోదా దేవి కళ్యాణోత్సవంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. శ్రీ గోదా దేవి కళ్యాణోత్సవంలో పాల్గొనదలచినవారు వేరుగా ఆలయంలో సంప్రదించవలెను. శ్రీ గోదా దేవి కళ్యాణోత్సవంలో పాల్గొని శ్రీదేవిభూదేవి సమేత శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దివ్య అనుగ్రహాన్ని కరుణా కటాక్షాన్ని పొందమని కోరుచున్నాము.

# శిదిలమైన రోడ్లు మరమ్మత్తులుకు నిధులు మంజూరు


రోడ్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు

పరవాడ:మండలం కేంద్రమైన యలమంచిలి మరియు లంకెలపాలెం ఆర్ అండ్ బి రహదారి లోసబ్ స్టేషన్ కూడలి , మండలపరిషత్ జంక్షన్, లంకెలపాలె లలో శిథిలమైన రోడ్లు ను మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే బండారు పరిశీలించారు,ఈ సందర్భంగా బండారు స్థానిక విలేకరులుతో మాట్లాడుతూ రోడ్లు మరమ్మత్తులకి ఆర్ అండ్ బి నిధుల నుండి రూ.3.60 కోట్లు మంజూరు అయ్యాయని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లాప్రాదేశికసభ్యులు పైల జగన్నాధరావు, మాజిఎంపిపిమాధంశెట్టి నీలబాబు ,ఆర్ అండ్ బి డి. ఇ ప్రభు, మండలపార్టి అధ్యక్షుడు బొండాసన్ని దేముడు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఫిర్యాదు చేస్తే అధికారులే మీ విలేజ్ వస్తారు


కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ప్రవీన్ కుమార్

మాడుగుల : గ్రామాల్లో సమస్యలపై 1100 నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే మండల స్థాయి అధికారులే మీ గ్రామం వచ్చి సమస్యలు పరిష్కరించే విదానం మరో రెండు నెలలో పూర్తిగా అమల్లోకి రానుందని జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని కెజెపురం, వంటర్ల పాలెం, ఎం.కోటపాడు, కోట పాడు వల్లాపురం గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. మేజర్ పంచాయితీ కెజెపురం జన్మ భూమి సభకు హజరైన జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, వీధిలైట్లు వంటి అనేక సమస్యలు పరిష్కరం కానప్పుడు 1100 ఫోన్ నెంబర్‌కు తెలయజేస్తే ఆసమాచారం జిల్లా కలెక్టర్‌తో పాటు సంబందిత అధికారులకు వెలు తుందని సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈవిదానాన్ని మరంత అభివృద్ధి చేస్తున్నరన్నారు. జిల్లాలో 26 వేల రేషన్‌కార్డులు, 36వేల పింఛన్‌లు కొత్తవి మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రీవెన్స్ సెల్‌లో తమ సమస్యలను సమోదు చేస్తేవారం రోజులు,లేదా 15రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గత ఏడాది జన్మభూమిలో సమస్యలు ,పథకాలపై 60వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పడు అవి సగనికి తగ్గిపోయాయన్నారు. చంద్రన్న భీమా బాదిత కుటుంబాలను ఆదుకోవడంతో ముందుందని ప్రతీ ఒక్కరు చంద్రన్న భీమాలో నమోదు కావాలన్నారు. కెజెపురంలో సమస్యలపై దృష్టిపెడతామని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ అంగారి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 4లక్షల పింఛన్‌లు మంజూరు చేయడం జరిగిందని, దీనికి జడ్జెట్‌లో 7వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుందన్నారు. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించడానికి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి గోవిందరాజులు, కె.శైలజ,ఎంపిపి ఓంద్రు గంగమ్మ కృష్ణ, సర్పంచ్ పి.అప్పారావు, తహశీల్ధాదార్ రామారావు, ఎస్ఐ దనుంజయ్, జన్మభూమి కమిటి సభ్యులు మజ్జి రామారావు, పిఎసిఎస్ మాజీ అద్యక్షుడు వేగి గాంధీ, కర్రి నాగమణి ఆళ్ల సంతోష్,అడారి కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: రెండు నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వైద్యం, వైద్య ఖర్చులకు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. 15వవార్డుకు చెందిన లింగాల అప్పారావు, జి.గణపతిలు తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో ఆ రెండు కుటుంబాల పరిస్థితి దయ నీయంగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి రూ.40వేలు చెక్కును మంగళవారం అందజేశారు. దొండపర్తి జంక్షన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు.

వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వరరెడ్డి, శంకరరావు, అల్లూరి కోటేశ్వరరావు, జివియంసి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నాలు

## హాజరైన రాష్ట్ర పరిశీలకులు ప్రసాద్, శ్రీనివాసరావు



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

నర్సీపట్నం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులను కాలరాసే విధానంలో భాగంగా...

పాత పెన్షన్ విధానం స్థానంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేయడం దారుణమని రాష్ట్ర పరిశీలకు ఎపి పంచాయితీరాజ్...

కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిడి.ప్రసాద్, కృష్ణాజిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగిన భారీ ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. డివిజన్‌లో వివిధ మండలాల్లో జరిగిన ధర్నాల్లో పాల్గొన్నారు.

# కొత్తూరు జన్మభూమి మాఊరు గ్రామసభలో

## ఎంపీపీ గుజ్జెలపైడితల్లి


జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ దుడ్డుసోములు ఎంపీపీ గుజ్జెలపైడితల్లి

అనంతగిరి : మండలంలోని బుదవారం కొత్తూరు పంచాయతీ కొత్తూరు పంచాయతీ గ్రామసచివాలయంలో సర్పంచ్ దుడ్డుసోములు అద్యక్షతన మండల నోడల్అధికారి రమేష్ రామణ్ ఆద్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగినది ఈకార్యక్రమమునకు ముఖ్య అథిదిగా అనంతగిరి మండల అధ్య క్షులు గుజ్జెలపైడితల్లి హాజరయినారు జన్మ భూమి మాఊరు లో ఇచ్చిన వినతులు ఏవీ పరిష్కారం అవలేదని రేషన్ కార్డులు రాలేదని ఇలాఅయితే వినతిపత్రాలు ఇవ్వడందేనికని అధికారులను ప్రజలు నిలదీశారు ముఖ్యంగారెవెన్యూ పరిదిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవు చూపాలని ప్రజలు కోరారు. అంగన్వాడీ డిపార్ట్మెంట్ వారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు ఈకార్యక్రమమునకుఅనంతగిరి మండల డెప్యూటితహసీల్దారు మురలీధర్ వెలుగు ఏపిఓ సురేష్ యన్ఆర్ఈజిస్ ఏపిఓ శ్రీనివాస్ గృహనిర్మాణ శాఖ వర్కు ఇనస్పెక్టరు నాగేశ్వరరావు ఏటీడబ్ల్యు సూర్యనారాయణ ఐసిడియస్ఆ పీఓ ఉమా మేడమ్. వీఆర్వో పఠాసు శంకర్రావు కొత్తూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ వారి

# ఉచిత క్యాన్సర్ వ్యాధి పరీక్షలు, చికిత్సలు ప్రారంభించిన సినీ నటి గౌతమి




అచ్యుతాపురం: క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే వ్యాది నుండి భయటపడవచ్చని ప్రముఖ సినీ నటి, లైఫ్ ఎగైన్ ఫౌండేషన్ వ్యవస్తాపకురాలు తాడిమళ్ళ గౌతమి అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో బ్రాండిక్స్ వారి ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అథిదిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాండిక్స్ వారు తలపెట్టిన ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సలు కార్యక్రమాన్ని తను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్యాన్సర్ వ్యాది పట్ల అవగాహన లేకపోవడం వలన చాలా మంది ఈ వ్యాది బారిన పడుతున్నారన్నారు. క్యాన్సర్ వ్యాది వయస్సు, పరపతితో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఎమైనా సాదించ గలమన్నారు. క్యాన్సర్ గురించి తెలుసుకొని ప్రక్కవాల్లకు తెలియజేస్తూ జాగ్రత్త పడాలన్నారు. తన 34వ సంవత్సరంలో క్యాన్సర్ వ్యాది బారిన పడటంతో చాలా బాదను అనుభవించానని, ఇప్పటికి 14 సంవత్సరాలు దేవుడిచ్చిన వరంగా భావించి లైఫ్ ఎగైన్ అనే సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బ్రాండిక్స్ చేపడుతున్న ఈ మంచి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బ్రాందిక్స్‌లో గల పరిశ్రమలను సందర్శించి మహిళా కార్మికులతో ముచ్చటించారు. బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి మాట్లాడుతూ చాలా మంది మహిళలు పడుతున్న బాదలు విని బ్రాండిక్స్ ద్వారా ఈ ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సలు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ పరీక్షలు, చికిత్స నిమిత్తం ఎటువంటి రుసుము తీసుకోకుండా మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో చేపడతామన్నారు. ఈ ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సలు కార్యక్రమం 1వ, 3వ ఆదివారాలలో బ్రాండిక్స్ ప్రక్కన ఉన్న ప్రశాంతి పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి అండ్ రీసర్చ్ కేంద్రం సర్జికల్ అన్కొలజిస్ట్ డా॥ మురళీ కృష్ణ, బిఐఎసి సిఒఒ రఘుపతి, జిఎమ్ హెచ్ఆర్ ఉధిత వీరబాబు, అచ్యుతాపురం సర్పంచ్ ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు

# ముఖ్యమంత్రిగా కొనసాగల్సిందే



గాజువాక: రాష్ట్ర విభజన తరువాత జరిగిన సంఘటనతో రాష్ట్రం ఆదోగతి పాలైందని, అటువంటి పరిస్థితిలో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ స్పష్టం చేసారు. మంగళవారం జీవీయంసీ 49వ వార్డు ప్రకాష్‌నగర్ లో సుమారు రూ. 15లక్షల ఎస్సీఎస్టీ నిధులతో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ కళావేధికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం తీవ్ర ఆర్థిక లోటుతో ఉన్నప్పటికి, సంక్షేమం, అభివృద్ధే ద్యేయంగా తెదేపా ప్రభుత్వం ముందుకు పోతున్నదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిషలు పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడకుండా అన్ని పనులను సకాలంలో పూర్తి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రహమాన్, తెదేపా నాయకులు మజ్జిసోమేష్, కాకిగోవిందరావు, మజ్జిమాలినాయుడు, జోజిబాబు, కార్యకర్తలు, జీవీయంసీ ఇ.ఇ.చిరంజీవులు, డి.ఇ.ఏడుకొండలు, దళిత సంఘ నాయకులు కాకర రమణ, మాటూరి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు. జీవీయంసీ 45వ వార్డు...వార్డులోని ఏకెసీ కాలనీలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమాల ఉద్ధేశ్యంమని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


సీతంపేటలోని ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి నృత్యంచేసిన మంత్రి కిమిడి కళావెంకట్రావు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# చిత్రభాను

## నిఖిల్‌కు జోడీగా..

తెలుగు, తమిళ భాషల్లో నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో కెరీర్‌ను ప్రారంభించింది కేథరీన్. అవి అంతగా కలిసి రాకపోవడంతో ఆపై గ్లామర్ బాట పట్టింది. సరైనోడు, నేనేరాజు నేనే మంత్రి, గౌతమ్‌నందాతో పాటు పలు తెలుగు చిత్రాల్లో తన అందచందాలతో ఆకట్టుకున్న ఆమె సక్సెస్‌ఫుల్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. గత ఏడాది విడుదలైన జయజానకి నాయక చిత్రంలో తొలిసారి ప్రత్యేకగీతంలో కనిపించి అలరించింది. కొత్త ఏడాదిలో కథల ఎంపికలో వైవిధ్యంగా అడుగులు వేస్తున్న కేథరీన్ తాజాగా ఓ తమిళ రీమేక్‌లో నటించడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండేళ్ల క్రితం తమిళంలో విడుదలైన కనిథన్ చిత్రం మంచి వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయడానికి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం నిఖిల్ కథానాయకుడిగా నిర్మాత ఠాగూర్‌మధు ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయబోతున్నట్లు తెలిసింది. అతడికి జోడీగా కేథరీన్‌ను చిత్రవర్గాలు ఎంపికచేసినట్లు సమాచారం. తమిళ మాత ృకలో కేథరీన్ నటించడంతో తెలుగులో కూడా ఆమెనే తీసుకున్నట్లు సమాచారం. నకిలీ విద్యా ధ ృవీకరణ పత్రాలు తయారుచేసే ఓ ముఠా గుట్టురట్టు చేసే పాత్రికేయుడి కథ ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రానికి సంతోష్ దర్శకత్వం వహించనున్నారు.



## రూ.2000 కోట్ల వసూళ్లు రాబట్టాలి




ప్రముఖ నటుడు విక్రమ్ మహాభారతంలోని కర?డి పాత్రలో నటించనున్నారు. ఈ సినిమాకి 'మహావీర్ కర?' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. మలయాళ దర్శకుడు ఆర్ఎస్ విమల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన వివరాలను దర్శకుడు విమల్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'స్క్రిప్ట్ సిద్ధం చేసే పనిలో ఉన్నాం. గత రెండేళ్లలో ఎనిమిది సార్లు స్క్రిప్ట్‌ను తిరగరాశాను. ఇప్పుడు తొమ్మిదో సారి మార్పులు చేస్తున్నాను. ఈ సినిమాను రూ.300 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నాం. సినిమా విడుదలయ్యాక రూ.2000 కోట్ల వసూళ్లు రాబట్టాలి. అందుకే చాలా జాగ్రత్తగా కథ రాసుకుంటున్నాను. రెండేళ్ల క్రితమే ఈ సినిమా తీయబోతున్నట్లు ప్రకటించాను. తొలుత కర?డి పాత్రలో ప ృథ్వీరాజ్‌ను ఎంపికచేసుకున్న మాట నిజమే. కానీ ఆయన ఆ సమయంలో 'లూసిఫర్' అనే సినిమాతో బిజీగా ఉన్నారు. అందుకే విక్రమ్‌ను ఎంపికచేశాను. బాలీవుడ్‌లో వచ్చిన 'దంగల్' సినిమా ఎంత సక్సెస్ అయిందో 'మహావీర కర?' కూడా అంతే సక్సెస్ కావాలని ఆశిస్తున్నాం. నేను ఎప్పుడూ కష్టపడి పనిచేస్తుంటాను. ఈ సినిమాకు కూడా అలాగే కష్టపడి విజయం సాధిస్తానన్న నమ్మకం నాకుంది.' అని తెలిపారు. అక్టోబర్ నుంచి సినిమా చిత్రీకరణ మొదలవుతుంది. సినిమాను ఎక్కువగా రామోజీ ఫిలిం సిటీ, రాజస్థాన్, నయాగరా జలపాతం వద్ద తెరకెక్కిస్తారట. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కి చెందిన టాప్ టెక్నీషియన్స్‌ని పిలిపిస్తున్నారు. 2019 డిసెంబర్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## కష్టపడుతుంది..డెడికేషన్ ఉంది





అనుష్కకు కష్టపడేతత్వం, డెడికేషన్ ఉన్నాయంటున్నారు కథానాయకుడు ప్రభాస్. అనుష్క టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'భాగమతి'. సోమవారం ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. అశోక్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ ట్రైలర్‌ను ప్రభాస్ ఫేస్‌బుక్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. అనుష్క నటనను మెచ్చుకున్నారు. 'ట్రూ హార్డ్‌వర్క్, డెడికేషన్ . స్వీటీకి, అశోక్‌కి, యూవీ క్రియేషన్స్ సంస్థకి గుడ్‌లక్' అని ప్రభాస్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల టీజర్ విడుదలైనప్పుడు కూడా ప్రభాస్.. అనుష్కపై ప్రశంసలు కురిపించారు. 'ప్రతి సినిమాలో కొత్తగా ప్రయత్నించడంలో ఆమె తొలి వరుసలో ఉంటారు. స్వీటీ, యూవీ క్రియేషన్స్ టీంకు అభినందనలు.' అని పేర్కొన్నారు. 'భాగమతి' చిత్రంలో ఉన్ని ముకుందన్, జయరాం, మురళీ శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ స్వరాలు సమకూర్చారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి 26న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ట్రైలర్ విడుదలైన మూడు గంటల్లోనే 20 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయి. ఈ సందర్భంగా అనుష్క అభిమానులకు ఫేస్‌బుక్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

## నువ్వే నా ప్రేమిక



మీరా ఓ రేడియో జాకీ. ప్రేమ కథలన్నా, ప్రేమను గురించి మాట్లాడటమన్నా ఆమెకు చాలా ఇష్టం. మీరాకు ఓ ప్రేమకథ ఉంది. వరుణ్ అనే యువకుణి? ఆమె ప్రాణంగా ప్రేమిస్తుంటుంది.

ఆ జంట కథేమిటో తెలియాలంటే మా సినిమా చూడాల్సిందే అంటున్నారు కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా కూల్‌బ్రీజ్ పతాకంపై ఓ సినిమా తెరకెక్కుతున్నది. జయేంద్ర దర్శకుడు. కిరణ్ ముప్పవరపు, విజయ్ వట్టికూటి నిర్మిస్తున్నారు. మహేష్ కోనేరు సమర్పకుడు. ఈ చిత్రానికి నా నువ్వే అనే టైటిల్‌ను ఖరారు చేశారు. సోమవారం చిత్రబ ృందం టైటిల్ టీజర్‌ను విడుదల చేసింది. గత చిత్రాలకు పూర్తిభిన్నంగా క్లాస్‌లుక్‌తో కల్యాణ్‌రామ్ ఈ టీజర్‌లో కనిపిస్తున్నారు. ట్కస్టైలిష్‌గా, సహజత్వాన్ని ప్రతిబింబిస్తూ అతడి పాత్ర సాగుతున్నది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. కల్యాణ్‌రామ్, తమన్నా కెమిస్ట్రీ, పీసీ శ్రీరామ్ ఛాయాగ్రహణం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయిఅని తెలిపారు. చిత్ర సమర్పకుడు మహేష్‌కోనేరు మాట్లాడుతూ ప్రేమ, యాక్షన్, వినోదం అంశాలతో ముడిపడిన కథ ఇది. ఈ నెలాఖరుతో చిత్రీకరణ పూర్తవుతుంది. వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని చెప్పారు. తనికెళ్లభరణి, పోసాని క ృష?మురళి, వెన్నెల కిషోర్, ప్రవీణ్, బిత్తిరి సత్తి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శరత్, సినిమాటోగ్రఫీ: పీసీ శ్రీరామ్, ఎడిటింగ్: టి.ఎస్. సురేష్

## ఆ రోజులు మళ్లీ గుర్తొచ్చాయి!



**గ్యాంగ్ నేపథ్యమేమిటి?**

1987లో మన దేశంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందిన చిత్రమిది. గ్రేట్ ఇండియన్ రాబరీగా పేరుగాంచిన ఒపేరా హౌస్ దోపిడీ కేసు నేపథ్యంలో కథ సాగుతుంది. ఓ యువకుడు తన గ్యాంగ్‌తో కలిసి ఆ కేసును ఎలా ఛేదించాడన్నదే ఈ చిత్ర ఇతివ ృత్తం.

**సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

శివపుత్రుడు, వీడొక్కడే అనంతరం చాలా రోజుల తర్వాత వినోదప్రధానంగా సాగే పాత్రలో నేను కనిపిస్తున్న చిత్రమిది. వినోదం, భావోద్వేగాలు, కమర్షియల్ హంగులతో జనరంజకంగా నా పాత్ర ఉంటుంది.

**ఈ సినిమాను అంగీకరించడానికి మీకు ప్రేరణనిచ్చిన అంశాలేవి. ?**

ఈ సినిమా చేస్తున్నప్పుడు నా యవ్వనపు రోజులు గుర్తొచ్చాయి. ఇరవై ఏళ్లు వెనక్కి వెళ్లిన అనుభూతి కలిగింది. కెరీర్ తొలినాళ్లలో నేను ఎలా ఉండేవాడినో అలాగే ఈ సినిమాలో కనిపిస్తాను. దర్శకుడు విఘ్నేష్ శివన్ కథను సిద్ధంచేసిన తీరు, తెరకెక్కించిన విధానం, నటీనటుల అభినయం అన్ని వైవిధ్యంగా ఉంటాయి. ఆ కొత్తదనం నచ్చే ఈ సినిమాను అంగీకరించాను. కథ, కథనాలు, సన్నివేశాల పరంగా నా గత చిత్రాలకు పూర్తి విభిన్నంగా ఈ సినిమా ఉంటుంది.

విఘ్నేష్‌శివన్‌కు ఇంతకుముందు రెండు సినిమాలకు దర్శకత్వం వహించిన అనుభవముంది. ఏ నమ్మకంతో ఆయనతో సినిమా చేశారు?

విఘ్నేష్‌శివన్ బహుముఖప్రజ్ఞాశాలి. దర్శకుడిగానే కాకుండా డ్రమ్మర్, గేయరచయితగా ప్రతిభను చాటుకున్నారు. సినిమాటిక్ ఫీల్‌తో కాకుండా ఆద్యంతం సహజంగా సినిమాను తీర్చిదిద్దారు. నిజజీవితంలో స్నేహితులతో ఎలా మాట్లాడుకుంటామో అలాగే ఇందులో సంభాషణలు కనిపిస్తాయి. వాస్తవికతను ప్రతిబింబిస్తూ సాగే ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు సరికొత్త ఫీల్‌ను కలిగిస్తుందని అనుకుంటున్నాను.

**తెలుగులో తొలిసారి మీ పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పారు.ఆ అనుభవం ఎలా ఉంది?**

ప్రపంచంలోనే అతి సుందరమైన భాష తెలుగు. చిన్నప్పటి నుంచి నేను చదువుకున్న తమిళసాహిత్యంలో కూడా అదే విషయాన్ని తెలుసుకున్నాను. సినిమాలో నా పాత్రకు నేనే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం సరికొత్త అనుభూతిని పంచింది. సాధారణంగా తమిళ సినిమాలకు సంబంధించి నా పాత్రకు డబ్బింగ్ చెప్పుకోవడానికి ఎనిమిది రోజులు పడుతుంది. కానీ తెలుగులో ఆరు రోజుల్లోనే పూర్తిచేశాను.

**రజనీకాంత్, కమల్‌హాసన్ రంగప్రవేశంతో తమిళనాడు రాజకీయాల్లో ఎలాంటి మార్పులు వస్తాయని అనుకుంటున్నారు?**

రాజకీయాల పరంగా భవిష్యత్తులో తమిళనాడులో చాలా మార్పులు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ ఫలితాల కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము. రజనీకాంత్, కమల్‌హాసన్ భిన్న ధ ృవాల్లాంటి వ్యక్తులు. చిత్రసీమలో తమకంటూ ప్రత్యేకతను స ృష్టించుకున్నారు. సినీనటీనటులు రాజకీయాల్లోకి రావడం ఇది కొత్తేమీ కాదు. గతంలో పలువురు నటులు రాజకీయాల్లో తమదైన ముద్రను వేశారు. రాజకీయాల్లో రాణించాలంటే వ్యక్తిగతంగా చాలా సమయాన్ని వెచ్చించాలి. ప్రజలతో మమేకమై అన్ని విషయాల్ని తెలుసుకోనే ప్రయత్నం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యాలను చేరుకోగలుగుతాము.

**తదుపరి సినిమా విశేషాలేమిటి?**

సెల్వరాఘవన్, కె. వి. ఆనంద్‌లతో సినిమాలు చేయబోతున్నాను. సెల్వరాఘవన్ సినిమాలో సాయిపల్లవి, రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికలుగా నటించనున్నారు.

**రాజకీయాల్లో అడుగుపెట్టే ఆలోచన మీకు ఉందా?**

ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచనలు లేవు. అగరం ఫౌండేషన్ ద్వారా పదేళ్లుగా విద్య సంబంధిత కార్యక్రమాల్ని చేపడుతున్నాను. నేను వెళుతున్న ఈ దారి సంత ృప్తినిస్తుంది.

**నా జీవితానికి పూర్తి అర్థాన్నిచ్చింది మీరే!**

ప్రతి ఇక్కరి జీవితంలో గ్యాంగ్ అనేది చాలా ముఖ్యమైనది. మన అందరికి స్కూల్, కాలేజ్, పనిచేసే చోట గ్యాంగ్ ఖచ్చితంగా వుంటుంది. అది మన జీవితంలో చాలా ముఖ్యం.

ఈ సినిమాకు గ్యాంగ్ అని పేరు పెట్టడం చాలా సంతోషంగా వుంది అన్నారు సూర్య. ఆయన నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్. విఘ్నేష్ శివన్ దర్శకుడు. యు.వి క్రియేషన్స్ సమర్పణలో కె.ఇ. జ్ఞానవేల్‌రాజా ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 12న విడుదల కానుంది.

ఈ సందర్భంగా ఇటీవల రాత్రి ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు. హీరో సూర్య మాట్లాడుతూ సంక్రాంతికి పవర్‌స్టార్ సినిమాతో పాటు మా సినిమా కూడా విడుదలవుతున్నది. దర్శకుడు విఘ్నేష్‌శివన్ ఈ సినిమాలో నన్ను చాలా భిన్నంగా చూపించారు. రమ్యక ృష? గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆమె డైలాగ్‌లు చెబుతుంటే నేను నా డైలాగ్‌లు మర్చిపోయేవాడిని. కీర్తిసురేష్ మా గ్యాంగ్‌కు అదనపు ఆకర్షణ. నా జీవితానికి పూర్తి అర్థాన్నిచ్చింది మీరే. కుటుంబంతో వచ్చి సినిమా చూడండిఅన్నారు.

# క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌పై సస్పెన్షన్



ముంబై : దగ్గు మందు క్రికెటర్ యూసుఫ్ పఠాన్ కొంప ముంచింది. డోప్ టెస్ట్‌లో విఫలమై ఐదు నెలల నిషేధానికి గురయ్యాడు. డోపింగ్ ఉల్లంఘనలకు పాల్పడిన పఠాన్‌ను సస్పెండ్ చేశాం. నిషేధిత ఉత్ప్రేరకాన్ని యూసుఫ్ పఠాన్ అధిక మొత్తంలో తీసుకున్నాడు. ఇది సాధారణంగా దగ్గు మందుల్లో ఉంటుంది అని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. గతేడాది మార్చి 16న ఓ దేశవాళీ టీ20 మ్యాచ్ సందర్భంగా యూసుఫ్ పఠాన్ తన మూత్ర నమూనాను ఇచ్చినట్లు బోర్డు వెల్లడించింది. వాడా నిషేధిత జాబితాలో ఉన్న టెర్బుటలైన్ ఉత్ప్రేరకం అతనిచ్చిన నమూనాల్లో ఉన్నట్లు తెలిపింది. పఠాన్ కూడా చేసిన తప్పును అంగీకరించాడు. అయితే ఇది కావాలని చేసింది కాదని, అనుకోకుండా ఆ ఉత్ప్రేరకం ఉన్న మందు తీసుకోవడం వల్ల జరిగిందని పఠాన్ బీసీసీఐకి తెలిపాడు. శ్వాసకోశ ఇనొక్షె న్‌కు సంబంధించి తీసుకున్న మెడికేషన్‌లో భాగంగా ఆ నిషేధిత ఉత్ప్రేరకం తన శరీరంలోకి చేరినట్లు పఠాన్ చెప్పాడు. అతడు ఇచ్చిన వివరణపై బీసీసీఐ సంతృప్తి వ్యక్తంచేసింది. దీంతో ఐదు నెలల నిషేధంతో సరిపెట్టింది. అయితే ఈ నిషేధం గతేడాది ఆగస్ట్ నుంచే అమల్లోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి 14తో ఆ నిషేధం ముగుస్తుంది. దీంతో యూసుఫ్ పఠాన్ ఐపీఎల్‌లో ఆడే అవకాశం ఉంటుంది.

# ఆధార్‌పై ఆర్‌బీఐ సంచలన రిపోర్టు

ముంబై : ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంకు, ఇన్సూరెన్స్ పాలసీలు, మొబైల్ సేవల వరకు అన్ని సేవలకు ప్రస్తుతం ఆధార్‌ను అనుసంధానం చేస్తూ వెళ్తున్నారు. కానీ ఈ ఆధార్ ఎంతవరకు భద్రం అంటే మాత్రం? అది ప్రశ్నార్థకమే. ఆధార్ భద్రతపై ఇటీవల పలు సంచలన రిపోర్టులు వెలువడుతున్నాయి. ఓ వైపు ఆధార్ డేటా చాలా భద్రమంటూ ప్రభుత్వం ఊదరగొడుతున్నా.. కేవలం రూ.500కే ఈ డేటా ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందంటూ వస్తు?న్న రిపోర్టులు ప్రజలను, నిపుణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కేవలం ప్రైవేట్ అధ్యయనాలు మాత్రమే కాక, ఆర్‌బీఐ రీసెర్చర్లు కూడా ఆధార్ డేటా భద్రతపై పలు అనుమానాలు వ్యక్తంచేస్తూ తమ రీసెర్చ్ పత్రాన్ని విడుదల చేశారు. ఆర్‌బీఐకి చెందిన ఇన్‌స్టి ట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ ఇన్ బ్యాకింగ్ టెక్నాలజీ సమర్పించిన రీసెర్చ్ పేపర్ ఆధార్‌పై తీవ్రమైన భద్రతా సమస్యలను ఎలుగెత్తి చూపింది. స్వల్పకాలికంగా, దీరేకాలి కంగా ఆధార్ పలు సవాళ్లను ఎదుర్కొంటోందని, దీనిలో యూఐడీఏఐ ప్రధానమైన సవాల్ తన ఆధీనంలో ఉన్న డేటాను భద్రపరచడమని పేర్కొంది. తొలిసారి సైబర్ క్రిమినల్స్‌కూ, భారత వెలుపలి శత్రువులకు సింగిల్ టార్గెట్‌గా ఆధార్ అందుబాటులోకి వచ్చిందని తెలిపింది. యూఏడీఏఐపై ఒక్క అటాక్‌చేస్తే చాలు, దేశ ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం కానుందని, సిటిజన్ల గోప్యత అంతా ఒక్కసారిగా బహిర్గతం కానుందని ఆర్‌బీఐ రీసెర్చర్ల పేపర్ హెచ్చరించింది. ఆధార్ వివరాలు బయటికి వస్తే, ఏ మేర నష్టం వాటిల్లుతుందో కూడా ఊహించలేమని పేర్కొంది. చాలా లావాదేవీలకు ప్రస్తుతం ఆధార్ అవసరం ఏర్పడిందని, పెద్ద మొత్తంలో సర్వీసు ప్రొవైడర్ల డేటా బేస్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఏమైనా ఉల్లంఘన జరిగితే ఈ సమాచారమంతటన్నీ సైబర్ క్రిమినల్స్‌కు వదులుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు పెద్ద మొత్తంలో సేకరిస్తున్న ఆధార్ డేటాను ఏ మేర దుర్వినియోగ పరుచుకోవచ్చో తెలుపుతూ ఆర్‌బీఐ రీసెర్చర్లు ఈ అధ్యయన రిపోర్టును విడుదల చేశారు.

## విషపూరిత రసాయనాలతో

# మగ్గుతున్న పచ్చని పండ్లు



మనిషి ఆరోగ్యవంతమైన జీవితానికి స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణంతో పాటు ఆకుకూరలు, ప్రకృతి వరప్రసాది అయిన పండ్లు ఎంతగానో తోడ్పడుతాయి. మనిషి యాంత్రిక జీవితంలో సర్వం కల్తీతో పాటు, కృత్రిమంగా పండించే వాటిని మనం తిని అనారోగ్యాలు కొనితెచ్చుకుంటున్నాము. దళారుల వ్యాపార లాభాల కోసం పచ్చనికాయలపై విషపూరితమైన రసాయ నాలను చల్లి పండ్లుగా మార్చేస్తున్నారు. వీటిని తిన్న అన్ని వయస్సుల వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. నగరానికి వస్తున్న పండ్లలో 99శాతం మంది రసాయనాలను కలిపి పండ్లను పండించేస్తున్నారు.

ఇటువంటి కృత్రిమ వ్యాపారులపై నగర విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి కేసులు నమోదు చేస్తున్నారు.



విశాఖపట్నం: ఇందులో భాగంగా విశాఖలో విష రసాయనాలతో పళ్ళను మగ్గపెట్టె ఒక ముఠాను జిల్లా విజిలెన్స్ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. సీతమ్మపేటలో ఒక ఇంట్లో నాలుగు టన్నుల బొప్పాయి పళ్ళను ఇతిఫాస్ అనే రసాయనానిన ఉపయోగించి మగ్గ పెడుతున్నట్లు గుర్తించిన విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాటి శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపినట్లు జిల్లా విజిలెన్స్ ఎస్పీ కోటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. ఇదేకాకుండా ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలకు తక్కువ బరువు కలిగిన కోడిగుడ్లను సరఫరా చేస్తూ కాంట్రాక్టర్ మోసం చేస్తున్నాడని తద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నట్లు గమనించి కాంట్రాక్టర్ పై కేసులు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విజిలెన్స్ దాడులలో గత మూడేళ్ళ నుంచి నగరవాసులు నిత్యం తినే పళ్ళల్లో ఈ తరహా విషపూరిత రసాయనాలు ఉపయోగిస్తున్నట్లు వెల్లడైం దని పేర్కొన్నారు. ఇటువంటి విషపూరితమైన పళ్ళను వ్యాపారులు బహిరంగ మార్కెట్లో ప్రజలకు



విక్రయి స్తున్నారని తెలిపారు. విష రసాయనాలతో పళ్ళను మగ్గపెట్టడం వలన ప్రజల ఆరోగ్యాలు చెడుపోతాయని అన్నారు. ఈ పళ్ళను తినడం వలన ఉదరకోశ, క్యాన్సర్ వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా వుండి ఇలాంటి వారి సమాచారం విజిలెన్స్ శాఖకు అందజేయాలని కోరారు. ఇలాంటి వారిపై ఇప్పటికే నిఘా పెట్టామని చెప్పారు. తమకు అందిన సమాచారం మేరకు ఈ దాడులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టం చేశారు. గతంలో ఆనందపురం మహాలక్ష్మి గోడౌన్లో అక్రమంగా నిల్వ వుంచిన 4.9 టన్నుల ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ శాఖలో అవినీతి అక్రమాలపై కూడా తమకు సమాచారం అందజేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజిలెన్స్ దాడులలో డిఎస్‌పి సిఎం.నాయుడు, సిఐలు మల్లిఖార్జునరావు, నారీమణి, డిటిసిఓ పైలా రేవతి, ఎస్ఐ రమేష్ మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పాలనే చంద్రబాబు ధ్యేయం



మునగపాక మండలంలోని మెలిపాక (పంచాయతీ) లో జరిగిన 5వ విడత జన్మభూమి-మావూరు ఈకార్యక్రమములో ఎమ్.ఎల్.సి ఎమ్.వి.వి. ఎస్. మూర్తిని గజమాలతో సన్మానిస్తున్న ఎమ్.ఎల్.సి. పప్పల చలపతి రావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

అచ్యుతాపురం: ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ద్యేయమని యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఎమ్.జగన్నాధపురంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వెళ్లేటట్టుగా సిఎమ్ చంద్రబాబు నాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమం పెట్టారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రతీ పేద కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఉచితంగా సంక్రాంతి కానుకలు అందిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీలకు శీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి పప్పల చలపతిరావు, ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, ప్రత్యేక అధికారి ఎన్‌డి.మిల్టన్, ఎమ్‌పిడిఒ బలరాముడు, తాహశీల్దార్ రవికుమార్, ఎపిఎమ్ పద్మావతి, సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# రజనీ భాజపాతో చేతులు కలిపితే వ్యతిరేకిస్తాం

చెన్నై : సూపర్‌స్టార్ రజనీకాంత్ భాజపాతో చేతులు కలిపితే తాము వ్యతిరేకిస్తామని అంటున్నారు తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.తిరునావుక్కరాసర్. డిసెంబర్ 31న తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు రజనీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో తిరునావుక్కరాసర్ మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడులో అన్నాడీఎంకే పాలన పోవాలి. డీఎంకే, కాంగ్రెస్ మధ్య పొత్తు కొనసాగుతుంది. రజనీకాంత్‌ను రాజకీయాల్లోకి సగౌరవంగా స్వాగతిస్తున్నాం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రజనీ స్వయంగా పోటీ చేస్తారా లేకపోతే ఇతర పార్టీతో పొత్తు పెట్టుకుంటారా అన్నది వేచి చూడాలి. కానీ రజనీ భాజపాతో చేతులు కలిపితే మాత్రం కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. అని తెలిపారు.

మరోపక్క పార్టీ పేరును, గుర్తును ఇప్పట్లో వెల్లడించే అవకాశం లేదంటున్నారు రజనీ. సంక్రాంతి సందర్భంగా పార్టీ పేరు, గుర్తును వెల్లడిస్తారని కొంతకాలంగా వార్తలు వెలువడుతున్నాయి.

కానీ ఆ ప్రచారాన్ని రజనీ తోసిపుచ్చారు. బాబా ముద్ర పార్టీ గుర్తుగా ఉంటుందని వస్తు వార్తలను ఖండించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువకావాలి

### 2022 నాటికీ నియోజకవర్గం ప్రజలకు ఇల్లు అందేలా చర్యలు చేపట్టడం జరిగింది ..

### జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ..




విశాఖపట్నం : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువకావాలన్న లక్ష్యం తోనే మన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమం రూపొందించడం జరిగిందన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. ఈమేరకు 38, 39 వ వార్డు లకు సంబంధించి 38 వ వార్డు పరిది అయ్యప్ప నగర్ మసీద్ వీధి లో మంగళవారం మద్యాహ్నం నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో పాల్గున్న ఆయన ఈసందర్బంగా మాట్లడుతూ 2022 నాటికీ నియోజకవర్గం ప్రజలకు ఇల్లు నిర్మించి ఇచేవిధంగా చర్యలు చేపటమన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా నిర్మిస్తున్న ఇళ్ళకు సంబందించి ఇప్పటికి విశాఖ నగరంలో 3 లక్షల 60 వేల మంది ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా అందులో 2 లక్షల 12 వేల మంది అర్హులుగా తేలరన్నారు. నియోజక వర్గం పరిదిలో 30 వేల మంది ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా అందులో 16 వేల మంది అర్హులుగా తేలరన్నారు. వీరందరికి త్వరలో ఇల్లు నిర్మించి ఇచేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. అదే విదంగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకున్న లబ్ది దారులు ఏప్రాంతంలో ఇల్లుకావాలి, ఏ క్యాటగిరికి చెందిన ఇల్లుకావాలన్న విషయాన్ని గతంతో పొందు పరచలేదని అటువంటి వారి సౌకర్యార్థం తమ కార్యలయంలో దరఖాస్తులను అందుబాటులో ఉంచామన్నారు. అదేవిదంగా ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లకు సంబందించి మూడు క్యాటగిరీలుగా విభజించడం జరిగిందని అందులో మొదటి క్యాటగిరీ 300 చదరపు గజాల ఇంటికి ఒక బెడ్ రూమ్ తో పాటుగా వంటగది బాత్ రూమ్ ఉంటుందని దాని విలువ 7 లక్షల 30 వేల రూపాయలని , అదేవిదంగా రెండవ క్యాటగిరీ 365 చదరపు గజాల ఇంటికి ఒక బెడ్ రూమ్ తో పాటుగా వంటగది బాత్ రూమ్ ఉంటుందని దాని విలువ 8 లక్షలని మూడవ క్యాటగిరీ 430 చదరపు గజాల ఇంటికి రెండు బెడ్ రూమ్ లతో పాటుగా వంటగది బాత్ రూమ్ ఉంటుందన్నారు .ఇంటికి సంబందించి కేంద్ర ప్రభుత్వం లక్ష ఎభైవేలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష ఎభైవేలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అదేవిదంగా 2005 నుండి 2014 సంవత్సరం వరకు 7 వేల రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని , 2014 నుండి 2017 సంవత్సరం వరకు 2 వేల 148 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ది దారులకు ఈ నెల 11 వ తేదిన చంద్రన్న కానుకలను అందజేయడం జరుగుతుందని పిబ్రవరి 1 వ తేది నుండి పూర్తి స్థాయిలో రేషన్ అందించడం జరుగుతోందన్నారు.

రేషన్ కార్డులు కావాల్సిన వారు నేరుగా మీ సేవ లో సంబంధిత ధృవ పత్రాలతో ధరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో రేషన్ కార్డు పొందవచ్చని దళారులని ఆశ్రహించవద్దని కోరారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంబించిన ఆయన జ్యోతి ప్రజ్వళనచేసి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అర్బన్ -1 పరిది లో ఉన్న గర్బిణి స్త్రీ లకు సీమంతం చేసారు . కార్యక్రమంలో విజిలెన్స్ ఐ .పి ఎస్ హర్ష వర్ధన్, జివిఎంసి జోన్ -4 ఎస్. రమణమూర్తి , వివిద శాఖలకు చెందిన అదికారులు, 38 వ వార్డు టిడిపి వార్డు అద్యక్షులు గంకల అప్పరావు , 39 వ వార్డు మాజీ కార్పొరెటర్ సనపల సీత రామాంజనేయులు , బీజేపీ నాయకులు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com